



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 102 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 04 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు : జస్టిస్ నరసింహ



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు లో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడి ఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగిం చారు. "ఇంత పెద్ద తెలుగు సభ జరు గుతుందని నేను కలలో కూడా ఊహిం చలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మిగతా .. 2లో..

## డ్రగ్స్ కేసులో జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రగ్స్ తీసుకుంటూ జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి పోలీసులకు చిక్కారు. నార్సింగ్‌లో కొందరు డ్రగ్స్ తీసుకుంటున్నట్టు సమాచారం తెలుసుకున్న ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్‌రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్‌రెడ్డిని అరెస్టు చేసి డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.



## సమిష్టిగా కొండగట్టు ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం..

- ❑ గిరి ప్రదక్షిణ మార్గం సాకారం కావాలి మీరు పనులు మొదలుపెడితే స్వయంగా వచ్చి కరసేవ చేస్తా
- ❑ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన టీటీడీకి ధన్యవాదాలు
- ❑ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కొండగట్టు, విశ్వం వాయిస్ న్యూస్ :** "ఆంజనేయస్వామి అందరి దేవుడు, విశ్వాంతర్యామి. ఆయన ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదు. మా ఇలవేల్పు ఆంజనేయ స్వామి వారికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం చేద్దాం. అందరూ పూనుకొని స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దాం" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అన్నారు. రామభక్తులు అనుకుంటే కానిదంటూ ఏదీ ఉండదని, త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వచ్చినపుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం మిగతా .. 2లో..

### రోడ్డు విస్తరణలో

## మా మామ ఇంటినే తొలగించాం..

### కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** పని విషయంలో తనకు అందరూ సమానమేనని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటినే తొలగించినట్టు వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫరా తన మిగతా .. 2లో..

## తితిదేకు రూ.3 కోట్లు విరాళం



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన పలు ట్రసు ్టలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ రూ.3 కోట్లు విరాళం అందజేశారు. సంబంధిత డీడీని తితిదే పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు అందజేశారు. విరాళం అందించడంపై దాతను ఈవో సింఘాల్ అభినందించారు.

### వెనెజువెలా అధ్యక్షుడు మదురో

## మా కస్టడీలోనే : ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా- వెనెజువెలా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యూఎస్ సైన్యం శనివారం తెల్లవారుజామున వెనెజువెలా రాజధాని కరాకస్‌పై భీకరదాడులు జరిపిన సంగతి తెలిసిందే. వాటిని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ధ్రువీకరించారు. అలాగే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి తమ కస్టడీలో ఉన్నారని వెల్లడించారు. వారిద్దరిని వెనెజువెలా వెలుపలకు తరలించినట్లు వెల్లడించారు. దీనిపై అమెరికా కాలమానం ప్రకారం మిగతా .. 2లో..



### ఏపీలో పెట్టుబడుల ఊపు..

## కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం

### సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడి దారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం మిగతా .. 2లో..

## బంగ్లాదేశ్‌లో దుండగుల దాడి...

### చికిత్స పొందుతూ హిందూ వ్యాపారి మృతి



**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో మరో హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపా రిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పం టించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మిగతా .. 2లో..

### మారిషస్ అధ్యక్షునికి రాష్ట్ర ప్రభుత్వం తరపున

## ఘనస్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

### ప్రపంచ తెలుగు మహాసభల కోసం విచ్చేసిన మారిషస్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరు వేదికగా జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్‌కు గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మిగతా .. 2లో..

## డిజిటల్ నేరాలకు చెక్‌పెట్టేలా.. 'సైబర్ వారియర్స్'



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలను అనుసరిస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి మోసాలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా.. ఇంకా పలు వురు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోతున్నారు. ఈ నేరాలకు చెక్ పెట్టేలా ఎన్‌సీసీ ప్రణాళికలు రచిస్తోంది. 10వేల మంది క్యాడెట్లతో సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు చేస్తున్నట్లు ఎన్‌సీసీ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## డిజిటల్ నేరాలకు చెక్‌పెట్టేలా.. 'సైబర్ వారియర్స్'

డీజీ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వత్స్ వెల్లడించారు. వీరిని నేషనల్ డేటాబేస్‌తో లింక్ చేయనున్నారు. దీంతోపాటు ప్రక ృతి విపత్తుల సమయంలో వేగంగా స్పందించేందుకు లక్ష మంది క్యాడెట్లకు 'యువ ఆపద మిత్ర'లుగా శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. వీరిని కూడా డేటా బేస్‌తో అనుసంధానిస్తామని చెప్పారు. దానివల్ల ఏదైనా విపత్తు సంభవించినప్పుడు వారి సేవలను వినియోగించుకునే వీలు ఉంటుందని దిల్లీలో నిర్వహించిన మీడియా కార్యక్రమంలో తెలిపారు. దేశవ్యాప్తంగా నాలుగైదు హబ్స్ ఏర్పాటుచేసి, ఇక్కడ ఎంపిక చేసిన క్యాడెట్లకు డ్రోన్, కౌంటర్ డ్రోన్ అంశాలపై శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇదిలాఉంటే.. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్‌సీసీకి చెందిన పరేడ్ అండ్ కంటింజెంట్ కమాండర్లు తొలిసారి కత్తితో మార్చ్ చేయనున్నారు.

### వెనెజువెలా అధ్యక్షుడు మదురో

## మా కస్టడీలోనే : ట్రంప్

ఉదయం 11 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నామని తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా సైన్యానికి చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్‌లో భాగమైంది.

**వారి ఆధారాలు ఇవ్వండి: ఉపాధ్యక్షుడు**

తమ అధ్యక్షుడిని అమెరికా కస్టడీలోకి తీసుకోవడంపై వెనెజువెలా ఉపాధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ స్పందించారు. మదురో, ఆయన సతీమణి ఇప్పుడు ఎక్కడున్నారో తమకు తెలియదని చెప్పారు. వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వాలని అమెరికాను డిమాండ్ చేశారు. 1989 తర్వాత ఒక లాటిన్ అమెరికన్ దేశంలో అమెరికా నేరుగా జోక్యం చేసుకోవడం ఇదే తొలిసారి. ఆ ఏడాది పనామాపై దాడిచేసి, మిలిటరీ నేత మాన్యుయెల్ నోరిగాను పదవీచ్యుతుడిని చేసింది. ఈ పరిణామాల వేళ వెనెజువెలా పక్కదేశమైన కొలంబియా అప్రమత్తమైంది. ఆ దేశ సరిహద్దుల్లో బలగాలను మోహరించింది.

**ఇక సైనిక దాడులు చేయబోం : అమెరికా**

మదురో అమెరికా కస్టడీకి చిక్కడంతో వెనెజువెలాలో తమ సైనిక చర్య పూర్తయిందని యూఎస్ సెనెటర్ మైక్ లీ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అమెరికా ఈ దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే తమ చమురు కోసమే అమెరికా దాడులు చేయనుందని గతంలో వెనెజువెలా ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా.. గతంలోనే తాను దేశాన్ని వీడేందుకు సిద్ధమని మదురో చెప్పినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. తాను, తన కుటుంబంతో సహా దేశాన్ని వీడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే తనకు, తన కుటుంబానికి ఆంక్షల నుంచి పూర్తి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారని వాటి సారాంశం. యూఎస్ విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేయడంతో పాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి తాను ఎదుర్కొంటున్న కేసులను మూసివేయడం వంటి వాటి గురించి వాషింగ్టన్ వద్ద ప్రస్తావించినట్లు వెల్లడించాయి

## కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం

చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివ ృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

## మా మామ ఇంటినే తొలగించాం..

కుక్ దిలీప్‌తో కలిసి దిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. ఈ క్రమంలో గడ్కరీ తన సతీమణి కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు. తమ గ్రామంలో రోడ్డు వేయాల్సిందిగా ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో గడ్కరీని అభ్యర్థించాడు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరాఖాన్ చమత్కరించారు. అక్కడే ఉన్న మంత్రి సతీమణి కాంచన్ మాట్లాడుతూ ఒక ఘటనను వెల్లడించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటినే కూల్చేశాడని పేర్కొనడంతో అక్కడి వారు ఆశ్చర్యపోయారు. దీనిపై నితిన్ గడ్కరీ వివరణ ఇస్తూ.. గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో సొంత మామ ఇంటినే కూల్చివేసినట్లు తెలిపారు. మరి తర్వాత కొత్త ఇల్లు కట్టించారా అని ఫరాఖాన్ అడగగా.. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందించే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్లాగ్‌లో తన జీవితంలోని పలు ఆసక్తికరమైన విషయాలను కూడా కేంద్రమంత్రి పంచుకున్నారు.

## బంగ్లాదేశ్‌లో దుండగుల దాడి...

మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు. బంగ్లాదేశ్‌లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది.

## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు : జస్టిస్ నరసింహ

మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి" అని ఆకాంక్షించారు.

**ప్రముఖులంతా మాతృభాషలోనే చదివారు: లక్ష్మీనారాయణ**

"ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషాలు నేర్చుకున్నా. ప్రపంచంలోవివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై ద ృష్టి పెట్టాలి" అని పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

తెలుగు కేవలం భాష కాదు.. మన జీవన విధానం: అయ్యన్నపాత్రుడు

మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. తెలుగు కేవలం భాష కాదని.. మన జీవన విధానమని పేర్కొన్నారు. "పిల్లల కోసం తల్లులు ఇప్పుడు చందమామ పాటలు పాడట్లేదు. పిల్లలకు సెల్‌ఫోన్ ఇచ్చి అన్నం తినిపిస్తున్నారు. తెలుగు విశిష్టతను మన పిల్లలకు చెప్పాలి. పల్లెల్లో కూడా ఇప్పుడు తెలుగు కనుమరుగవుతోంది. సంక్రాంతి, ఉగాది తదితర పండగలకు పునర్వైభవం తీసుకురావాలి. తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాలకు విస్తరింపజేసిన ఘనత ఎన్టీఆర్‌ది. ఎన్టీఆర్ ఒకే సినిమాలో మూడు పాత్రలు పోషించి మెప్పించారు. ఇప్పటి సినిమాల్లో గ్రాఫిక్స్ తప్ప ఏమున్నాయి? ఆంగ్లం అవసరమే కానీ.. మాత ృభాషను మరవకూడదు. తెలుగు భాష కోసం ఏం చేయాలో సభల్లో చర్చించండి. ఈ సభలో కార్యాచరణ చూపితే.. దాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయిస్తాను" అని అయ్యన్న అన్నారు.

## ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం

అవసరాన్ని ఆలయ అధికారులు, పండితులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు వేదపండితులు శాస్త్రోక్తంగాపవన్ కళ్యాణ్‌కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ప్రవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కొండగట్టు స్థానం ఎంత శక్తిమంతమైందంటే తెలంగాణకు పూర్తిస్థాయి రక్షణ, బలంగా మారుతుంది. కొండగట్టు గిరి ప్రదక్షిణకు ప్రయత్నం మొదలుపెట్టండి. నేను స్వయంగా వచ్చి కరసేవ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటాను. అంతా సమష్టిగా స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి నాకు తెలుసు. ఉస్మానియాలో ఎన్ఎస్‌యూ నాయకుడిగా ఉన్నపుడు, నాతోపాటు కలిసి పనిచేసే వారు. తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి. నాకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి వారి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం. నేను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉన్నాం. ఈ అభివృద్ధి పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నాను. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి టీటీడీ బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉంది." అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీటీడీ ఛైర్మన్ ఆర్ నాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యార్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు ఆనందసాయి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనస్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం లభించింది. జనవరి 3 నుండి 6 వరకు రాష్ట్రంలోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో పర్యటించనున్న మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్ కు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. మారిషస్ అధ్యక్షుడి నాలుగు రోజుల పర్యటనలో భాగంగా స్వాగతం పలికిన మంత్రి దుర్గేష్ పర్యటన ముగిసిన అనంతరం జనవరి 6వ తేదీన మారిషస్ అధ్యక్షుడికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా వీడ్కోలు పలకనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు భాషా సంస్కృతులతో విడదీయలేని సంబంధం ఉన్న మారిషస్ దేశాధినేత రాక ఏపీ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.

### స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం..

# మేకిన్ ఇండియాకి మద్దతిద్దాం..

**ఖాదీ ని ఆదరిద్దాం.. గ్రామీణ ప్రాంత తయారీ వస్తువులను ప్రోత్సహిద్దాం**
**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేద్దాం.. - భవిష్యత్ తరాలకు మన వారసత్వంగా ఖాదీ ఉత్పత్తులను అందిద్దాం..**
**10 రోజులపాటు ఖాదీ మహెూత్సవ ఎగ్జిబిషన్ : విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించి మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామీణ భారతాన్ని నిర్మిద్దాం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్థానిక పంటకాలువ రోడ్డులోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర స్థాయి ఖాదీ మహెూత్సవ్ – 2025–2026 లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శనివారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఏర్పాటు చేసిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి అనేకమంది హస్తకళాకారులు మరియు పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి విజయవాడకు తరలి వచ్చారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'స్వదేశీ వస్తువుల వినియోగం' అనే లక్ష్యాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (%ూవీజు+ూ%) ద్వారా ఎంతోమంది యువతీ యువకులు సబ్సిడీ లోన్లు పొంది, స్వయం ఉపాధి సాధిస్తూ సొంత కాళ్లపై నిలబడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే ప్రధాని మోదీ ఆశయానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర' లక్ష్యానికి లోకల్ బ్రాండ్‌లను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విజయవాడ నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఇక్కడి స్టాళ్లను మరియు హస్తకళాకారులను ప్రోత్సహించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. భావితరాలకు మన వారసత్వంగా ఖాదీ వస్తువులను అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ప్రోత్సహించడం వల్ల తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభించి వారి జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందేలా ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఎగ్జిబిషన్ 10 రోజులపాటు నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను నగర ప్రజలు సందర్శించి కొనుగోలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులచే 100 కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనలో ఖాదీ వస్త్రాలు, చేతివృత్తుల వారి నైపుణ్యంతో తయారైన విభిన్న రకాల ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉంటాయని కె.వి.ఐ.సి సంచాలకులు డా. ఎస్. గ్రీప్ తెలియజేశారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయ సంచాలకుల ఆర్.ఎల్. ఎన్. మూర్తి మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద తయారైన ఉత్పత్తులకు ఈ ఎగ్జిబిషన్ లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీసీ చెర్ పర్సన్ గద్దె అనురాధ, స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ, పరిశ్రమల శాఖ స్పెషల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు, కేవీఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ..

**సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయకత్వంతోనే ఇది సాధ్యం**
**సంక్షేమం, అభివృద్ధి బ్యాలెన్స్ చేస్తూ పాలన సాగిస్తున్నాం..**
**రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్లోని ఆయన కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సీ.ఎం.ఐ.ఈ డేటా ఆధారంగా విడుదల చేసిన నివేదికలో దేశవ్యాప్తంగా గత తొమ్మిది నెలల్లో వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం వాటాతో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బలమైన నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి టీజీ భరత్ అన్నారు. మాటిచ్చిన విధంగా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. సీబీఎన్ బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితిని గత పాలకులు తీసుకొస్తే.. తమ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తల్లో పూర్తి నమ్మకాన్ని కలిగించామన్నారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. విశాఖలో జరిగిన ఒప్పందాలన్నీ గ్రౌండింగ్ అయ్యేలా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. జూమ్ కాల్‌లో మాట్లాడి రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కిందన్నారు. గూగుల్ రాకతో ఇప్పుడు అందరి దృష్టి ఏపీవైపు మళ్లిందన్నారు. బెస్ట్ పాలసీలు తీసుకురావడంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు కావాలన్నా పెట్టుబడిదారులకు ఇబ్బంది కలగకుండా తొందరగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 04 డిసెంబర్ 2025

www.viswamvoice.com




## శాంతిభద్రతల సమీక్ష - ఏలూరు రేంజ్ ఐజీ సమీక్షా సమావేశం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితులను సమీక్షించడానికి ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్, ఐపిఎస్ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపిఎస్ సమక్షంలో, డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు,ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12:00 నుండి 2:45 గంటల వరకు ఈ సమావేశం జరిగినది, సమావేశంలో జిల్లాలో నెలకొన్న శాంతిభద్రతలు, లైవ్ ఇష్యూస్, భవిష్యత్తులో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐజీ గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు.



### 10 సూత్రాల అమలు

1)జిల్లా శాంతిభద్రతను కాపాడేందుకు ఐజీ ప్రతిపాదించిన 10 పాయింట్ల ఫార్ములా ను ప్రతి పోలీస్ స్టేషన్ కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పది సూత్రాలను ప్రామాణికంగా అనుసరించాలి.2).సున్నితమైన అంశాల గుర్తింపు, నివేదనవిగ్రహాలు, ఫ్లెక్సీలు: దేశనాయకుల, రాష్ట్ర నాయకుల విగ్రహాల ఏర్పాటు, ఫ్లెక్సీలు, బ్యానర్ల వివాదాలను ముందే గుర్తించి, అవసరమైతే సంబంధిత అధికారుల సహాయం తో తగు చర్యలు తీసుకోవాలి. అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచి, సమాచారాన్ని ఉన్నతాధికారులకు తొందరగా అందించాలి.3). ఇంటెలిజెన్స్, విజిబుల్ పోలీసింగ్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ మరియు లోకల్ ఎస్ హెచ్ ఓ ల ద్వారా స్థానిక సమస్యలపై ముందస్తు సమాచారం సేకరించాలి.రౌడీ షీటర్లు, అల్లరికి ప్రేరేపించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైతే క్రైమ్.పి.సి సెక్షన్ 107 కింద బైండోవర్‌లను అమలు చేయాలి.4). క్షేత్రస్థాయి పర్యవేక్షణ ప్రతి ఎస్ హెచ్ ఓ లు, సి.ఐ. లు, డి ఎస్ పి లు సమస్యాత్మక గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజల్లో పోలీస్ పట్ల నమ్మకాన్ని పెంచాలి.గ్రామాలను 'సెన్సిటివ్', 'నార్మల్' గా విభజించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.5). గత సంఘటనల విశ్లేషణ,గత 10 సంవత్సరాల్లో జరిగిన శాంతిభద్రతా సమస్యలను సమీక్షించి, లోపాలను పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.6). ముందస్తు చర్యలు, సాంకేతికత వినియోగం,సంక్రాంతి పండుగ సందర్భంగా గాంబ్లింగ్ కేసుల ముద్దాయిలపై నిఘా ఉంచి అవసరమైతే వారిని బైండ్ ఓవర్ చేయాలి.వివాదాస్పద ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి, 'పీస్ కమిటీల' ద్వారా సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించాలి. 7). చట్టపరమైన చర్యలు,పరిస్థితిని బట్టి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 వంటి నిషేధాజ్ఞలను కఠినంగా అమలు చేయాలి.ఒక ప్రాంతంలో జరిగిన గొడవలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. 8 ) రావులపాలెం సంఘటన, ద్రాక్షారామ శివలింగం ధ్వంసం, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను ఐజి గారు క్షుణ్ణంగా సమీక్షించారు.?9 ) ద్రాక్షారామ శివలింగం ధ్వంసం కేసులో నిందితుడిని త్వరితగతిన పట్టుకున్నందుకు, అలాగే రామచంద్రపురం మైనర్ బాలిక హత్య కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ని, వారి సిబ్బందిని ఐజి ప్రత్యేకంగా అభినందించారు.?10 ) జిల్లాలోని అన్ని ప్రధాన దేవాలయాలలో ఏఆర్ డీఎస్పీ,సంబంధిత సబ్-డివిజనల్ అధికారులతో కలిసి 'సెక్యూరిటీ ఆడిట్' నిర్వహించాలని ఆదేశించారు. ఆలయాల వద్ద భద్రతను పటిష్టం చేసేందుకు అవసరమైన సిసిటివి కెమెరాలు, తగినంత లైటింగ్ ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారికి సూచించారు. ?11 ) జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు మరియు విద్యావేత్తలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఐజి కోరారు. 12 ) జిల్లాలో అల్లర్లు సృష్టించే వారిపై లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.గత సంవత్సరం అనగా 2025 లో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని గుర్తించిన ఐజీ గారు, భవిష్యత్తులో కూడా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు.

## హిందూ బంధువులు ఐఖ్యం కండి

**జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన చింతూరు - ఆర్ఎస్ఎస్ వంద వసంతాలు పూర్తి కార్యక్రమం**

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వజానంద సరస్వతిచిన్మయ - హిందువులందరూ ఏకంకండి సనాతన ధర్మాన్ని కాపాడండి**



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సనాతన హిందు ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. అటువంటి హిందూ సమసమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైఖ్యపరచి, మన సంఘటన ద్వారా విశ్వగురువుగా నిర్మాణంచేయాలనే లక్ష్యంతో.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఆర్.ఎస్.ఎస్. 1925 సంవత్సరంలొ ప్రారంభించబడినది. సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషి, మన సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్సాధానా మార్గాన్ని కోరుకుంటూ, హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈ హిందూ సమ్మేళనానికిహిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సంఘటనం ద్వారా మన ఐక్యతను, సమరసతను కాపాడుకోవడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త మాట్లాడుతూ శ్రీ పూజ్య స్వామిని పూర్వజానంద సరస్వతిచిన్మయ మిషన్, ఏలూరు-హైందన చైతన్య మే భారత సంక్షేమం-భారత సంక్షేమమే లోక కళ్యాణంగడప లోపలే మన కులం - గడప దాటితే మనమంతా హిందూవులం హిందువుగా జీవించుదాం - హిందువునని గర్వించుదాం,మన కులాలు, ప్రాంతాలు, వృత్తులు, పార్టీలు వేరైపా మనమంతా హిందువులం అనే భావనతో కలిసిజీవించినప్పుడే మన దేశాన్ని, సంస్కృతిని, ఆలయాలను, అడబిడ్డలను మనం కాపాడుకోగలం. అనంతరం ఈ కార్యక్రమంలో చింతూరు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే కార్యక్రమ కమిటీని విచ్చేసినటువంటి వక్తల్ని సన్మానించారు. చింతూరు లో ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ కార్యక్రమ సారధి అయిన డాక్టర్. గంగాధర్ హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

**చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం మరియు మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలే కాకుండా ఆమె గొప్ప సంఘసంస్కర్త మరియు కవయిత్రి అని, 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి మహిళల, అట్టడుగు వర్గాల విద్య, సామాజిక హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, పితృస్వామ్యం, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి కులాంతర వివాహాలను ప్రోత్సహించారని, మహిళల కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి కె లక్ష్మీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల కోసం, అనాథల కోసం శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేశారని మహిళా సేవా మండల్ స్థాపించి లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో, జి హారతి, నాగమోహన్ రావు, కె శైలజ, జి సాయికుమార్, బి శ్రీనివాసరావు, ఎన్ ఆనంద్, కె కీర్తి, ఆర్ కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్ పూలే జన్మదిన వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లిపాక నందు కళాశాల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ జయంతి వేడుకలను ఉద్దేశించి అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశయంతోనే 1848 సంవత్సరంలో పూణే నగరంలో పాఠశాలను స్థాపించారని,వితంతు వివాహలను ప్రోత్సాహించారని, బాల్య వివాహలను అడ్డుకోవాలని సూచించారు. విద్యార్థులు మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయ్ పూలే ని ఆదర్శంగా తీసుకొని,చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు.ఈ సందర్భంగా కళాశాల కేమిస్ట్రీ అధ్యాపకురాలైన ఊకె దుర్గాదేవి,బొటనీ అధ్యాపకురాలు రూప లను కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది దుస్సాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు తుర్రం జనార్ధన రావు,ఇంగ్లిష్ అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు,కామర్స్ అధ్యాపకులు కళ్యాణ్,హిస్టరీ అధ్యాపకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల కాలనీలో సావిత్రిబాయికి నివాళి



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలో మొట్టమొదట ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త మహిళ పక్షపాతి అభ్యుదయవాది సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి సందర్భంగా పోలవరం జిల్లా ఎటపాక మండలం, గుండాల కాలనీలో ఆమె ఫోటోకి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీల విద్య హక్కు ల సాధనకు పాటుపడిన మొదటి ఉపాధ్యాయురాలని గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే అని ఆమె ఆశయ సాధన కోసం మహిళల ఉద్యమించాలని పిలుపునిచ్చారు సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించేందుకు స్వతంత్రంగా పాఠశాలలను స్థాపించారని వితంతు వివాహేలు జరిపించేందుకు బాల్య వివాహేలను అరికట్టేందుకు యలనే కృషి చేశారని ఆమె కొనియాడారు సావిత్రిబాయి త్యాగాల ఫలితంగా ఈనాడు దేశంలో మహిళ యొక్క లజీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని మూఢవిశ్వాసాలు తొలగించబడ్డాయని బాలికలకు విద్యను అందించాలని సిద్ధ శుద్ధి తో ఈరోజు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని ఇలాంటి వారి త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కుల సాధనకు ప్రతి మహిళ ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా సీనియర్ నాయకులు వై విజయలక్ష్మి పూలమాల వేశారు. టి రమణ భవాని అరుణ సంజన తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయం మండపేటకు చేరువ చేయటానికి కృషి

**మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేగుళ్ళకు సత్కారం**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గానికి ఆర్డీఓ కార్యాలయం దగ్గర ఉండేలా కృషి చేస్తానని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.మండపేట మండల పరిషత్ కార్యాలయం లో శనివారం మండపేట వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ విలీనం కు సంబంధించి జరిగిన పరిణామాలు వివరించారు. రాజమహేంద్రం తో ఈ ప్రాంతానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఇక రెవెన్యూ డివిజన్ కేంద్రం కూడా అతి దగ్గర గా ఉండేలా ప్రయత్నం చేస్తానని చెప్పారు. పసుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ పునర్విభజన సమయంలో అమలాపురం నుండి రాజమహేంద్రవరం పార్లమెంటు లో మార్పు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు దీనికి స్పందిస్తూ పునర్విభజన కు సమయం ఉందని అపుడు పార్లమెంట్ సీటు లు పెరిగే అవకాశం ఉందని అన్నారు. అమలాపురం లో ఉంటే కలిగే ఇబ్బందులు ఏమి లేవని చెప్పారు. అప్పటి నిర్ణయం ప్రకారం స్పందిస్తామని స్పష్టం చేశారు. ఏడిద సర్పంచ్ బురిగా ఆశీర్వాదం ఆయనకు కిరీటాన్ని అలంకరించి శాలువా తో సత్కరించారు. ఏడిద సీతానగరం సర్పంచ్ వరదా చక్రవర్తి, కేశవరం ఎంపీటీసీ అన్నందేవుల కృష్ణారావు, వైఎస్ ఎంపీపీ లు పసుమర్తి నాగేశ్వరరావు, గజ్జి వెంకట రమణ తదితరులు ఆయన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పడాల రామ కృష్ణ రెడ్డి, ఏడిద ఎర్రబ్బు,ఎంపిటిసి లు , సర్పంచ్ లు, తహసిల్దార్ తేజేశ్వరవ్రావు, ఎంపిడిఓ కే సత్యనారాయణ, ఎంపీటీసీ కార్యాలయ సూపరెంటెంట్, పంచాయితీ కార్యదర్శి లు, సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

**ప్రభుత్వ కళాశాలలో జాతీయ స్థాయి సింపోజియం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యత సాధించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. శనివారం స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల (అటానమస్) లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని "మహిళా విద్యావేత్తల సాధికారత - వృత్తిపరమైన, వ్యక్తిగత సమతుల్యత" అంశంపై హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన జాతీయ స్థాయి సింపోజియంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, మహిళలు తమ రాజ్యాంగ హక్కులు, ఆర్థిక అక్షరాస్యతతో పాటు పోష్ యాక్ట్ -2013పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధ్యక్ష ప్రసంగంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. మాట్లాడుతూ, దేశంలోని పురాతన రెసిడెన్సీ కళాశాలల్లో ఒకటైన ఈ సంస్థ మహిళా అధ్యాపకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం కళాశాలలో క్రెచ్ (బేబీ కేర్ సెంటర్) ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి టి. శ్రీదేవి మాట్లాడుతూ, రాజమండ్రి గడ్డ నుంచి దుర్గాభాయి దేశ్‌ముఖ్ వంటి మహనీయులు మహిళా చైతన్యానికి దారిచూపారని గుర్తుచేశారు. సిసిఇ-ఎపి అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. తులసి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి వల్లే నేడు మహిళలు విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. మహిళా అధ్యాపకులు మెంటర్లుగా, పరిపాలకులుగా బహుముఖ పాత్రలు పోషిస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. విజయ నిర్మల అక్షరాస్యత ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, సామాజిక-ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకి కాకూడదన్నారు.ప్రత్యేక సన్మానం 2012 డీఎస్సీ ద్వారా తెలుగు పండితులుగా నియమితులైన ఝాన్సీ శిరీషని డాక్టర్ రాయపాటి శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ పి. సురేఖ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. దుర్గలక్ష్మి, నిడదవోలు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రుద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకు జీఆర్‌టీ జువెలర్స్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సహకారం అందించాయి.

## పోలవరం జిల్లాపై అభిప్రాయ సేకరణకు తేదీలు ప్రకటించాలి

**ఏపీ ఆదివాసీ జేఏసీ, ఆదివాసీ మహాసభ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం పేరును ఆదివాసీలు అధికంగా ఉన్న జిల్లాకు పెట్టడం సమంజసం కాదు.పోలవరం ప్రాజెక్టు వలన సర్వం కోల్పోయి తీవ్రంగా ఆదివాసీలకు వారసత్వంగా సంక్రమించిన భూమి నీరు అడవి సహజ సంపదలకు సంస్కృతి సంప్రదాయాలకుకు తీవ్ర నష్టం జరిగింది, గిరిజనేతరులకు లాభం కలుగుతుంది.కావున రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్ 12 మండలాలను కలిపి పోలవరం జిల్లా ప్రకటించే కంటే, ప్రస్తుత పోలవరం డివిజన్ మరియు సబ్ ప్లాన్ లో ఉన్న అన్ని గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చి తొలి స్వతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ సభ సభ్యులు జైపాల్ సింగ్ ముండా 123 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముందుగా నివాళులర్పించామన్నారు.తెల్లం శేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెసా గ్రామసభల ద్వారా పోలవరం జిల్లా పై అభిప్రాయాలు తీర్మానాల ద్వారా స్వీకరించేందుకు ప్రత్యేకమైన తేదీ మరియు టైము ప్రకటించాలని డిమాండ్ చేశారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అరకులో ఆదివాసి నిరుద్యోగులకు వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీల తోనే భర్తీ చేస్తామన్న హామీని (టీఏసి) ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆదివాసీ పోరాట యోధులు పోరాడి సాధించిన షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ,అరగాటి వీరభద్రారెడ్డి, నాగిరెడ్డి,నడిపూడి గాంధీ రెడ్డి,పి.బాబురావు,మడకం సంకురమ్మ,ముత్యాల రెడ్డి,కారుకొండ సుబ్బారెడ్డి,కారం శ్రీనివాసు దొర మొదలైన వారు పాల్గొన్నారు.

## పిడింగొయ్యి, హుక్కుంపేట గ్రామాలకు కొత్త కార్యదర్శులు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో ఉన్న పిడింగొయ్యి, హుక్కుంపేట గ్రామాలకు గ్రేడ్-1 కొత్త కార్యదర్శులు రాబోతున్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు ప్రమోషన్లు కల్పించడంతో పిడింగొయ్యి పంచాయతీకి సత్యవాడ నాగవేణి,కాకినాడ జిల్లా నుంచి వి.శ్రీదేవి హుకుంపేట పంచాయతీకి బాధ్యతలు స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

**బంగారు పతకాలతో మెరిసిన**

## శ్రీ సత్యా డ్రాయింగ్ అకాడమి విద్యార్థులు

**అభినందించిన ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ముంబాయి రంగోత్సవ సంస్థ ఇటీవల ఆన్ లైన్‌లో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో మండపేట సత్యా డ్రాయింగ్ అకాడమి కి చెందిన సుమారు 86 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయిలో 4వ స్థానం దక్కించుకుని తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా సత్యా డ్రాయింగ్ అకాడమి నిర్వాహకులు శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి, పతకాలు, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను**

## పాఠ్యాంశంగా చేర్చాలి

**పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుక**




**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని,ఆమె పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లంక సత్యనారాయణ కోరారు.సంస్థ ఆధ్వర్యంలో శనివారం గౌతమ ఘాట్ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు కల్యాణమండపంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముగ్గురు ఉపాధ్యాయినిలు షిబిజాన్సన్,వి.జయశ్రీ,ఎస్.వి.వి. దుర్గలకు సాదర సత్కారం జరిగింది.సత్కార కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి దేవత సుధాకర్, ఉపాధ్యక్షులు చల్లగాలి రామరాజు,గువ్వల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ)కోశాధికారి సిరికి నాయుడు, సభ్యులు నరవ గోపాలకృష్ణ,కాలెపు వెంకట వీరభద్రరావు, శ్యామలాంబ గుడి చైర్మన్ కడియాల వీరభద్రరావు, వై.కె.ఎల్.నరసిం హరావు, గుదే వెంకటేశ్వరరావు,టి.దుర్గా ప్రసాద్,ఆకాశం గౌరీష్ బాబు,కె.ఎల్.ఎన్.రెడ్డి,ఎస్. శేషు,జాన్సన్ బాబు, పి.సత్యనారాయణ, బి.మహాలక్ష్మి, శ్రీలేంక శివకుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు 200 మంది పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారని సహాయ కార్యదర్శి లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ) తెలియచేశారు.

## ఫిబ్రవరి 1,2 తేదీలలో టైప్ రైటింగ్ పరీక్షలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** టైప్ రైటింగ్ పరీక్షల తేదీలలో మార్పులు చేస్తూ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారని ఆంధ్ర ప్రదేశ్ టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర రావు తెలిపారు.ఈ మేరకు శనివారం ఆయన రాజమహేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. 2026 సంవత్సరం ఫిబ్రవరి 1, 2 తేదీలలో టైప్ రైటింగ్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఈ మార్పును టైప్ ఇనిస్టిట్యూట్ల నిర్వాహకులు, విద్యార్థులు గమనించాలని కోరారు. షార్టు హ్యాండ్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదని ఆయన తెలియజేశారు.

## ఎడిటర్ వాయిస్

# జీఎస్టీ వసూళ్లలో ఏపీ టాప్ గేర్

నిజానికి ఎంతో సంక్లిష్టమైన పరిస్థితులు అయితే ఇపుడు ఉన్నాయి. అయినా సరే మొక్కవోని దీక్షతో ఏపీ ప్రభుత్వం జీఎస్టీ వసూళ్ళలో టాప్ గేర్ లో నిలవడం అన్నది గ్రేట్ అని అంటున్నారు ఏపీలో ఇపుడు ఆర్థికంగా సుస్థిరత్వం కనిపిస్తోంది. కీలకమైన విభాగాలలో తీసుకుని వచ్చిన సంస్కరణలు అలాగే ఆదాయ మార్గాలను పెంచడం పన్ను చెల్లింపులలో పూర్తిగా కట్టుదిట్టమైన వైఖరిని అనుసరించడం ద్వారా గతానికి కంటే కూడా జీఎస్టీ వసూళ్ళు ఎప్పటికపుడు పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. అది ఆచరణలో కూడా బాగా కనిపిస్తోంది. నిజానికి ఎంతో సంక్లిష్టమైన పరిస్థితులు అయితే ఇపుడు ఉన్నాయి. అయినా సరే మొక్కవోని దీక్షతో ఏపీ ప్రభుత్వం జీఎస్టీ వసూళ్ళలో టాప్ గేర్ లో నిలవడం అన్నది గ్రేట్ అని అంటున్నారు.

**జిఎస్‌టి సంస్కరణల నేపధ్యం :**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది అక్టోబర్ నుంచి జిఎస్‌టి సంస్కరణలు అమలు చేశారు. దాని వల్ల సూపర్ ఆదా అంటూ మధ్యతరగతి దిగువ మధ్యతరగతి అల్పాదాయ వర్గాలకు ఎంతో మేలు చెశారు. అదే సమయంలో సవరించిన స్లాబ్ ల కారణంగా చాలా రాష్ట్రాలకు ఎంతో ఇబ్బంది కలిగింది. ఆర్ధికంగా కూడా ఆయా రాష్ట్రాలు నష్టపోయే పరిస్థితి వచ్చింది. అందులో ఏపీ కూడా ఉంది. ఏకంగా ఎనిమిది వేల కోట్ల రూపాయల దాకా ఏపీ ఏటా భారీ కోతను జిఎస్‌టి సంస్కరణలు కారణంగా చవి చూడాల్సి వచ్చింది. ఆ ప్రభావం మరుసటి నెల నవంబర్ మీద ఎంతో కొంత పడినా డిసెంబర్ వచ్చేసరికి మాత్రం ఏపీ బాగానే కోలుకుని తన ఆర్ధిక స్థిరత్వాన్ని నిలబెట్టుకుంది.

**ముందు వరసలో :** ఏపీలో చూస్తే కనుక జిఎస్‌టి వసూళ్ళలో ముందు వరసలో ఉంది అని అధికారులు చెబుతున్నారు. అంతే కాదు జిఎస్‌టి దేశంలో అమలు చేసిన 2017 నుంచి ఇప్పటిదాకా చూస్తే ఏ డిసెంబర్ నెలలో రాని విధంగా ఈసారి జిఎస్‌టి వసూళ్ళు ఏపీకి దక్కాయి అని చెప్పాల్సి ఉంది అని అధికారులు వివరించారు. ఇక 2024 డిసెంబర్ నెలలో చూస్తే జిఎస్‌టి వసూళ్ళతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా మారిందని వివరిస్తున్నారు. నిజానికి చూస్తే అనేక సవాళ్ళు కూడా ఏపీకి ఈ సమయంలో ఎదురయ్యాయి. వాటిని కూడా తట్టుకుని ఏపీలో మంచి స్థాయిలో జిఎస్‌టి వసూళ్లు రావడం పట్ల అంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీ లెక్క :** ఇక చూస్తే ఏపీలో 2025 డిసెంబర్ నెలలో ఏకంగా జిఎస్‌టి వసూళ్ళు నికర ఆదాయం రెండు వేల 652 కోట్ల రూపాయలుగా ఉంది. ఇది టోటల్ గా గత తొమ్మిదేళ్ళ కాలంలో డిసెంబర్ నెలలో వచ్చిన రికార్డు స్థాయి వసూళ్ళు అని చెబుతున్నారు ఇక 2024 డిసెంబర్ నెల జిఎస్‌టి వసూళ్ళతో పోలిస్తే ఈ ఏడాది ఏకంగా 5.78 వృద్ధి ని నమోదు చేయడం కూడా విశేష పరిణామంగా అధికారులు చెబుతున్నారు. అంతే కాదు, ఈ వసూళ్ళ శాతం జాతీయ సగటుతో పోల్చి చూసినపుడు 5.61 శాతం కంటే



ఎంతో ఎక్కువగా ఉంది అని విశ్లేషిస్తున్నారు. క్రమబద్ధమైన ఆర్థిక స్థిరత్వానికి జిఎస్‌టి వసూళ్ళు ఒక సూచికంగా చెబుతున్నారు. ఇదే తీరున కొత్త ఏడాదిలో కూడా వసూళ్ళలో రికార్డు క్రియేట్ చేయడానికి ఏపీ కృషి చేస్తుందని అధికారులు నమ్మకంగా చెబుతున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# 13వ డివిజన్‌లో కోతులు బెడద

**పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులు - బెంబేలు ఎత్తుతున్న ప్రజలు - ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 13వ డివిజన్లో కోతుల బెడద తీవ్రస్థాయిలో ఉంది. డివిజన్లోని ఏసీవై రెడ్డి కాలనీ, సత్యసాయి స్కూల్ ప్రాంతంలో నిత్యం వానాలు విహరిస్తూ, పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులకు దాడులు చేస్తున్నాయి. ఇళ్ళళ్ళోకి దూరి భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంట్లోని కూరగాయాలు, పండ్లు, ఇతర వస్తువులు తీసుకోవడం, పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులకి దిగుతుండటంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు స్థానికంగా అందుబాటులో ఉండే టిడిపి నాయకులు, అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి దృష్టికి సమస్యను తీసుకువస్తున్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సూర్యనారాయణ మూర్తి సమస్యను మున్సిపల్ ఆరోగ్య విభాగం అధికారులు, ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ కూడా పట్టించుకున్న పరిస్థితి కన్పించడం లేదు. రోజురోజుకు వానరాల సమస్యలు పెరుగుతుండటంతో స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు పట్టించుకుని వానరాల దాడి నుండి రక్షించాలని కోరుతున్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలపై కూడా దాడులు చేస్తుండటంతో వారు ఆసుపత్రులు



పాలుఅవుతున్నారని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూర్యనారాయణ మూర్తి అధికారులను కోరుతున్నారు. అనేక రోజులుగా ప్రజలు వానరాల దాడులకు గురై ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అధికారులు పట్టించుకుకోవాలని కోరుతున్నారు.

# సావిత్రి భాయి పూలే చూపిన ఆత్మస్థైర్యం ఆదర్శంగా తీసుకోవాలి

**సోమేశ్వరంలో ఘనంగా సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలు**

**ఛీత్కారాల మధ్య చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే : ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత తొలి తరం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తూర్పు గోదావరి జిల్లా, రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో గల ద్వారంపూడి మంగాయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దయామణి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఆదిలక్ష్మి, కోశాధికారి సి.హెచ్ సత్య వేణి లు ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రి భాయి పూలే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పూర్వం స్త్రీలపై ఉన్న వివక్ష మరింత ఉధృతంగా ఉండేదని, అలాంటి పరిస్థితుల్లో సమాజానికి విద్య ద్వారా చైతన్యం తీసుకురావాలని ప్రయత్నిస్తున్న తన భర్త జ్యోతిరావు పూలే ఆలోచనలకు రూపమిస్తూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా విద్యను అందించాలని, అవమానాలు ఎదురైనా, హేళనకు లోనైనా తన ప్రయత్నం ఆప్ లేదని గుర్తు చేస్తూ, విద్యార్థులంతా అలాంటి ఆత్మ స్థైర్యం సంపాదించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాయవరం మండల శాఖ మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి దేవి, సోమేశ్వరం హై స్కూల్ శాఖ ప్రధాన కార్యదర్శి బి.మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం,అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్ వర్కర్లు తదితరులు పాల్గొని సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వైభవంగా ధనుర్మాస నృత్యారాధన



**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలయనృత్య సంప్రదాయాన్ని పునఃసృష్టి చేసి రాజమహేంద్రికి అంతర్జాతీయ కీర్తినందించిన నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ఈఏటి 43 వ ధనుర్మాస నృత్యారాధనం ధవళేశ్వరం లోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో వైభవంగా నిర్వహించారు.తొలుత స్వామి సన్నిధిలో వైష్ణవాగమ సంప్రదాయ పద్ధతిలో పుష్పాంజలి సమర్పించి చూర్ణికలు పఠించి నృత్యార్చన చేశారు.పదిమంది నృత్యకళాకారిణులు దశావతార స్వరూపాలై స్వామి వారిని అర్చించడం విశేషం.తరువాత ఆలయ ఆవరణలోని వేదికపై వైష్ణవాగమ రీతిలో పుష్పాంజలి,కుంభహారతి పట్టి చూర్ణికలు పఠించి ఆగమనర్తనంతో ప్రారంభించారు. వినాయక స్తుతి లాస్యశ్రీ,రిషిక,నందన్ హరిణిక,శాన్విక,చంద్రకళ ముచ్చటగా నర్తించగా,శ్రీశైల శబ్దం,నందిత, నందన్, హరిణిక, శాన్విక,నిషిత నర్తించారు.అనంతరం అన్నమాచార్య కీర్తనలు,స్వరజతి,భావకవిత తదితర అంశాలు రసరమ్యంగా నర్తించారు. సప్పా దుర్గా ప్రసాద్ రచించి,నృత్య సంగీతం సమకూర్చిన త్రిపుర సంహార శబ్దం చంద్రకళ, పర్ణితల అభినయం అనన్యసాధ్యమై నిలిచింది.చివరగా శ్రీనివాస వైభవం నర్తనం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి ప్రాచీన ఆలయ ఆగమ నృత్య వైభవాన్ని కళ్ళముందుంచింది. నర్తించిన పది మంది చిన్నారులను మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ మత్స్యేటి శివ ప్రసాద్, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు,ఆలయ చైర్మన్ నీలి కోటేశ్వరరావు, పండూరి అప్పారావు అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందచేశారు. నర్తన ఋషి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ను సన్మానించి ప్రశంసించారు.

## నేడు హెల్మెట్ ధారణపై
# అవగాహన

**రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం**

**జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్**

**జాతీయ రహదారి మాసోత్సవం కార్యక్రమం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ రహదారి మాసోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా, తూర్పు గోదావరి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహన వినియోగ దారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మోరంపూడి ఫ్లైఓవర్ క్రింద నిర్వహించనున్నట్లు తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో హెల్మెట్ ధారణ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహన ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బందితో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా పాల్గొని, రహదారి భద్రత నిబంధనలపై వాహనదారు లకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని జిల్లా రవాణా అధికారి తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రతను దృష్టిలో పెట్టుకుని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తీర్పు వాయిస్

# ఇళ్లు లేదా స్థలం కొంటున్నారా...

స్థలాలు లేదా ఇల్లు కొని లేదా అమ్మినప్పుడు బ్రోకర్స్, బ్యాంక్స్ నమ్మకంగా మన పక్కనే ఉండే వాళ్ళు..... చేసే మోసాలు. చాలా మంది తెలియక మోసపోతూ ఉంటారు వారికోసం ఇది. ( కొంత మంది మాత్రమే)

**ముందుగా బ్రోకర్స్ చేసే మోసాలు:**

1) బ్రోకర్స్ స్థలం కొనేటప్పుడు తప్పుడు వివరాలు ఇస్తారు. 100% వాళ్ళ మాటలు నమ్మవద్దు. సంపాదించడం చేతకాని వాళ్ళు ఇలాంటి తప్పుడు మాటలు చెప్పి సంపాదిస్తారు. ఎంగిలి మెతుకులు కోసం ఆశ పడే వారు ( కొంత మంది కి మాత్రమే) 2) 2% బ్రోకర్ కమీషన్ తీసుకుంటారు. బేరం మాట్లాడేటప్పుడు ఎక్కువ బ్రోకర్స్ వస్తారు. మనలని రెచ్చ కొట్టి ఎక్కువ రేట్ కి కొనే విధముగా చేస్తారు. 3)నిజ యజమానిని తీసుకురాకుండా నకిలీ వాళ్ళని తీసుకొచ్చి బేరం చేస్తారు. 4) ఆస్తి ఎవరి పేరు మీద ఉందొ తెలుసుకోవాలి అంటే రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఇసి తెస్తే తెలుస్తుంది. 300 అవుతుంది ఇసికి. 5) కొనే ముందు ఒరిజినల్ సేల్ డీడ్‌లో ఉండే యజమాని ఫొటో చూడండి. అన్ని లింక్స్ డాక్యుమెంట్ హిస్టరీ చూడాలి. 6) ఎట్టి పరిస్థితుల్లో సేల్ ఎగ్రిమెంట్ (కాంటాక్ట్) మినిమవమ్ 3 నెలలు ఉండేలా చూడండి. మీ దగ్గర డబ్బు ఉన్న 3 నెలలుతక్కువ వెయ్యవద్దు. ఈరోజు ఏమి జరుగుతుందో తెలియదు. అగ్రిమెంట్ అమౌంట్-10% కన్నా ఎక్కువ ఇవ్వవద్దు. అగ్రిమెంట్ క్యాన్సిల్ చేస్త తిరిగి ఇవ్వకుండా బాగా తిప్పుకుంటారు. 7) మీ సొంత మనుషులు, మీ స్నేహితులు చెప్పే మాటలు నమ్మవద్దు. వాళ్ళే కమీషన్ కోసం కక్కుర్తి పడతారు. 8.) ఎ బ్రోకర్స్ ఉన్నారు అనుకుందాం. ఎ బ్రోకర్స్ నీకు తెలుసు, వీడు బి బ్రోకర్ దగ్గరకి బేరం కోసం తీసుకొని వెళ్తాడు. యజమాని బి బ్రోకర్స్ అగిమ్రెంట్ వేసాడు అని అబద్ధం చెపుతారు. స్థలం రేట్ 1లక్ష అనుకుందాం, స్థలం యజమానికి తో ఈ బ్రోకర్స్ 1లక్ష కన్నా ఎక్కువ వస్తే మేము తీసుకుంటాము అని డీల్ చేసుకుంటారు. అప్పుడు బి బ్రోకర్స్ 1,10,000 కి కొనే వారి దగ్గర బేరం కుదుర్చుకుంటాడు. 9) ఎట్టి పరిస్థితుల్లో బేరం మాట్లాడే తప్పుడు నిజమైన యజమానితోనే మాట్లాడండి. ఈ బ్రోకర్స్ యజమాని బిజీగా ఉన్నాడు, వేరే దేశాలలో ఉన్నాడు అని అబద్దాలు చెపుతారు. కనీసం వీడియో కాల్‌లో ఇన మాట్లాడండి. యజమాని ఏదయినా ఐడీ ప్రూఫ్ చూపించమనాలి. 10) మీరు కొనే స్థలం , వాటి డాకుమెంట్స్ అడ్రస్ నిజమో కాదో తెలుసుకోండి. ఎక్కడో ఉన్న స్థలం డాకుమెంట్స్ తో మంచి ఏరియాలో ఉన్న స్థలం చూపించి మోసం చేస్తారు. మీరు అనుకున్న స్థలం ఒరిజినల్ స్థలాలు వేరుగా ఉంటాయి.

11) ఒరిజినల్ స్థలం సైజ్, డాక్యుమెంట్స్, స్థలం సైజ్‌లో తేడాలు ఉంటాయి.

**ప్రోపర్టికి కావలసిన డాక్యుమెంట్లు**

1) మెయిన్ ఓనర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ ఒరిజినల్, ఒరిజినల్ పేపర్స్ మీద స్టాంప్ చూడాలి. 2) అన్ని లింక్ డాక్యుమెంట్స్, 3) అన్ని డాకుమెంట్స్ లో కొనేవారు, అమ్మేవారు ఒక్కరు కాకపోతే అమ్మేవాడి ఫ్యామిలీ ట్రీ సర్టిఫికెట్ ( తండ్రి చనిపోతే పిల్లలు స్థలం అమ్మితె లేదా వరాసత్వముగా వచ్చే ఆస్తి ఐతే) 4) డాక్యుమెంట్స్ ఫ్రంట్ పేజీలో లో ఏదయినా కోర్టు సీల్, సంతకం, ప్రాపర్టీ మీద కేస్ ఉన్నది అని అర్థం. 5) ఇసి, 6) మదర్ డీడ్ సర్టిఫికెట్, 7) ఆర్టీసీ-రికార్డ్ ఆఫ్ రైట్స్, టిసిసీ, క్రాస్, 8)సర్వే స్కెచ్, 9)లేఅవుట్ అప్రూవల్, 10)కాతా సర్టిఫికెట్, 11) డిసి కన్వర్షన్ సర్టిఫికెట్, 12) స్థలం ట్యాక్స్ సర్టిఫికెట్, 13) ఎస్సీ, ఎస్టీ సోదరులకు



ప్రభుత్వామ్ ఉచితముగా స్థలాలు ఇచ్చినది. అటువంటి స్థలాలు కొన్న మళ్ళీ వారికే వెళ్తాయి, రిజిస్ట్రేషన్ చెల్లదు. 14) పేద వారికి ప్రభుత్వం ఉచితముగా స్థలాలు ఇచ్చినది, అటువంటి స్థలాలు కొనకూడదు. అపార్ట్‌మెంట్ అయితే ప్లాన్ అప్రూవల్, ఒసి, సిసి ఉండాలి. మూడవ ఫ్లోర్స్‌కి ప్లాన్ అప్రూవల్ తీసుకుని 4, 5 ఫ్లోర్స్ కడతారు. వాళ్ళు బ్యాంక్ వాడితో లింక్ పెట్టుకొని మీ లోన్ సులువుగా గా చేపిస్తారు రీసేల్ అప్పుడు సమస్య అవుతుంది. 15) మనతో మంచిగా నటిస్తూ మనం అనుకునే మాటలని బ్రోకర్స్ చెప్తూ కమీషన్ తీసుకుంటారు. వాళ్ళతో జాగ్రత్త. 16) స్థలం కాగితాల కాపీ ఎట్టి పరిస్థితులలో ఎవరికి ఇవ్వకండి. ఆ కాపీ పేపర్ ఇతరుల దగ్గర ఉండటం వల్ల మనకి చెడు చేసే అవకాశం ఎక్కువ. 17) ఇల్లు కట్టి ఉంటే బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ ఉండాలి. 18) రిజిస్ట్రేషన్ ముందు రోజు ఇసి తీయండి. కొంత మంది వేరే వాళ్ళకి అమ్మి మన దగ్గర అగ్రిమెంట్ వేస్తారు. ఈసీ లో స్థల యజమాని ఎవరో , ఎప్పుడు కొన్నారు, ఎవరి దగ్గర కొన్నారు ఉంటాయి. 19) ఆ ల్యాండ్ పైన ఎమైనా విద్యుత్ లైన్స్ ఉన్నాయా, ల్యాండ్ క్రింద ఎమైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నదా. ల్యాండ్ ప్రభుత్వ ప్రజా అవసరాలకు తీసుకుంటున్న కొనకూడదు. 20) ఇప్పుడు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రోజెస్ ఉన్నది. 15సంవత్సరాలు బ్యాంక్ లేదు ఆ సమయంలో లో ఒకే ప్రోపర్టీని ఎక్కువ మంది పేరుతో రిజిస్టర్ చేశారు మోసం చేసి. 21) మీరే నెను కింద ఇచ్చిన గవర్నమెంట్ వెబ్ సైట్ లో స్వయంగా మీరే చూసి తెలుసుకోండి. మీరు కోనాలనుకున్న, లేదా కొనుకున్న స్థలం, ఫ్లాట్ భూమి ఎదైనా కావచ్చు. దానికి సంబంధిత ఈసి, అది ప్రబుత్వ స్థలమా, పోరంబోకు స్థలమా, పట్టా ఉన్న స్థలమా అనేవి ఇందులో పొందుపరచిఉంటాయి. మీ ప్లాట్, భూమి కి సంబంధిత రిజిస్ట్రేషన్ వివరాలు తెలుసుకోవచ్చు లింక్ డాక్యుమెంట్స్ తో సహా. మీ ప్లాట్ కోలతలు హద్దులు ఎవరి నుంచి ఎవరికి హక్కుగా సంక్రమించింది తదితర వివరాలు ప్రింటుతో సహా ఉచితంగా తిసుకోవచ్చు. మీరుకోనే భూమి, ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విలువ ఎంత తదితర వివరాలకు సైతం ఈ వెబ్ సైట్ చాలా చాలా ఉపయోగం. మన రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధిత రిజిస్ట్రేషన్ సైట్స్. http://registration.ap.gov.in/ http://registration.telangana.gov.in/

**లోన్ తీసుకొనేటప్పుడు బ్యాంక్ వాళ్ళు చేసే మోసాలు:**

1) ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రోకర్ లేదా యజమాని రిఫర్ చేసిన బ్యాంక్ లో లోన్ తీసుకోవద్దు. వాళ్ళు బ్యాంక్ వాడికి కమిషన్ ఇచ్చి వాళ్ళకి అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉన్నది. అగ్రిమెంట్ టైవమ్ పరియడ్‌లో మీకు లోన్ సాంక్షన్, కాకుండా చేసి అగ్రిమెంట్‌డబ్బులు బ్రోకర్స్, బ్యాంక్ ఓనర్స్ పంచుకుంటారు.

2) బ్యాంక్ లోన్ రావాలి అంటే పైన చెప్పిన డాక్యుమెంట్ తప్పనిసరిఉండాలి. అవి లేకుండా బ్యాంక్ లోన్ ఇవ్వదు.

3) బ్యాంక్ లోన్ 70% నుంచి 80% వరకు ఇస్తారు. అది కూడా మీరు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో చూపించిన ప్రోపర్టీ వాల్యూ, ప్రోపర్టీ ప్రభుత్వ వాల్యూ, 5 లక్షలు అనుకోండి, దాని మార్కెట్ వాల్యూ 30లక్షలు అనుకోండి, మీకు లోన్ 15లక్షలు కావాలి అనుకోండి. అప్పుడు మీరు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో 20లక్షలు చూపించి రిజిస్ట్రేసన్ చేసుకోవాలి. మీకు 20లక్షలలో 75శాతం అంటే 15లక్షలు బ్యాంక్ లోన్ ఇస్తుంది.

4) మీరు 20క్షలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో చూపిస్తే మీకు రిజిస్ట్రేషన్ ఛార్జులు పెరుగుతాయి. స్థల యజమానికి ట్యాక్స్ పడుతుంది. ఇండెక్స్ బేస్డ్ ట్యాంక్స్, యజమాని, ప్రభుత్వానికి కట్టాలి. అందువల్ల యజమాని ఒప్పుకొడు.

5) బ్యాంక్ లోన్ ఇచ్చేటప్పుడు ప్రోసెసింగ్ ఫీజు ఉంటది. కనీసం 10,000. 1.5% లోన్ అమౌంట్‌లో ఇన్సూరెన్స్ తీసుకోవాలి. కొన్ని బ్యాంక్స్ (డిహెచ్ఎఫ్ఎల్) 5శాతం కన్నా ఎక్కువ ఇన్సూరెన్స్ ఛార్జెస్ చేస్తాయి. మనకి తెలియకుండా ఎనేబుల్ చేస్తారు. మార్ట్‌గేజ్ , రిజిస్ట్రేషన్, బదులు 0.3శాతం వాల్యూలో రెవెన్యూ స్టాంప్ మీద లోన్ అగ్రిమెంట్ వేస్తే సరిపోతుంది.

6)రిజిస్ట్రేషన్ అప్పుడు బ్యాంక్ ఏజెంట్ వచ్చి చెక్ యజమానికి ఇచ్చి, అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకునిపోతారు. అందువల్ల వాటి జిరాక్స్ తీసుకోండా. 7) పైన చెప్పిన ప్రోసెస్ బ్యాంక్ లో చేసేది. అవి అవసరం లేదు మేము లోన్ ఇప్పిస్తాము, సేల్ అగ్రిమెంట్ వేసుకొండి అని బ్యాంక్స్ చెపుతాను. 1వారంలో లోన్ ప్రాజెస్ కంప్లీట్ అవుతుంది అని చెపుతారు. అగ్రమెంట్ వేసుకొని వెళ్లిన తరువాత చుక్కలు చూపిస్తారు. బ్యాంక్ లోన్ ప్రాజెస్ కనీసం 20రోజులు పడుతుంది. బ్యాంక్ సిబ్బంది ( కొంత మందికి మాత్రమే) చెప్పే మాటలు నమ్మి సేల్ అగ్రిమెంట్ తక్కువ రోజుల్లో వేసుకోవద్దు, కనీసం మూడు నెలలు అగ్రిమెంట్ వేసుకోవాలి. 9) పర్సనల్ లోన్ తీసుకుంటే ప్రాసెసింగ్ పీజు ఉంటుంది. ఇన్సూరెన్స్ ఆప్షనల్. ముందే ఇన్సూరెన్స్ వద్దు అని చెప్పాలి. 10)బ్యాంక్ లోన్‌కి రెండు రకాల వడ్డీలు ఉంటయి. ఫిక్స్‌డ్, వేరియబుల్. 11) ప్రీ క్లోజింగ్ చార్జెస్, ప్రీ క్లోజింగ్ ఎన్ని నెలలు తరువాత చెయ్యవచ్చు. పార్షియల్ క్లోజింగ్ ఛార్జెస్ వంటి వివరాలు తెలుసుకోవాలి. 12) బ్యాంక్ వాళ్లు చెప్పిన ప్రతి మాటని రికార్డ్ చేసుకోండి. వారు చెప్పిన దానిని అఫీషియల్ మెయిల్ నుంచి మీ మెయిన్‌కి పంపమని చెప్పండి. 13) ఇప్పుడు కొంత మంది బ్యాంక్ వాళ్లే పెద్ద దొంగలు, వారితో జాగ్రత్త 14) బ్యాంక్ ఇఎంఐ లో .. వడ్డీ ం అసలుఉండాలి. కొన్ని దొంగ బ్యాంక్స్ వడ్డీ మాత్రమే తీసుకుంటాయి. ప్రిన్సిపల్ మనం బ్యాంక్ కి వెళ్లి కట్టాలి. దొంగ రూల్స్ ఇవి. 15) ల్యాండ్ కొంటె ఇన్‌కంటాక్స్ ఏక్సెంప్షన్ క్రింద రాదు..



# రైతుల హక్కులు, ఆస్తులను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఓదూరులో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలతో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించి కూటమి ప్రభుత్వం రాజముద్ర తో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం ఓదూరు గ్రామంలో తహశీల్దార్ మృత్యుంజయరావు అధ్యక్షతన రైతులకు పాసుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పంపిణీ చేసిన పాసు పుస్తకాలను రద్దు చేసి, నిర్ధిష్టమైన సమాచారంతో రాజముద్రతో రైతులకు అందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అంతులేని భూ సమస్యలు ఉత్పన్నం కావడంతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల హక్కులను కాపాడుతూ, వారి ఆస్తులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భూ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేసి అన్నదాతల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. తహసిల్దార్ మృత్యుంజయరావు, వీఆర్వో లత, సీనియర్ అసిస్టెంట్ రామారావు, రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు అద్దంకి సత్య సాయి బాబా, సలాది కృష్ణ, కొండేపూడి శ్రీ నాగ తిరుపతిరావు, బుంగా అప్పారావు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా సురసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్.యానం బీచ్ లో 2026 సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం నందు సూరసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలకు సంబంధించిన బ్రోచర్ ను అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగకి వచ్చే అతిధులు అందరికీ కూడా ఏ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పండుగ మూడు రోజులు ఆహ్లాద వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. పార్లమెంటు సభ్యులు హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఎస్ యానం సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి , ఆర్ డి ఎస్ ప్రసాద్, కంకటల రామం, గంధం పల్లంరాజు, కడలి వెంకటేశ్వర్రావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, చిక్కాల గణేష్, బొర్రా వెంకటేశ్వరరావు,దేశంశెట్టి లక్ష్మీనారాయణ, చింతా శంకరమూర్తి, బొర్రా వెంకటేశ్వరరావు, యాళ్ళ సతీష్, గండి దేవి హారిక స్వామి, గొల్ల కోటి విజయలక్ష్మి, నాగమానస, కంచిపల్లి అబ్బులు, కంకిపాటి గోపి, యెదిడ శ్రీను, కర్రి రామస్వామి, గుత్తుల నాగేశ్వరరావు, నల్లా చిట్టి, నల్లా స్వామి, ఈతకోట నాగేశ్వరరావు, మాడ మాధవి, బొర్రా ఈశ్వరరావు, తదితరులు

# వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తజన సందడి

## శనివారం ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగి ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తజన సందడితో పులకించిపోయింది. వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వేకువజామునే స్వామివారికి నిత్యకళ్యాణ ఘట్టానికి నాంది పలుకుతూ సుప్రభాతసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మిహెూమం, బాలభోగం వంటి ప్రత్యేక ఆరాధనలు ఘనంగా సాగాయి. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని వివిధ రకాల సువాసనభరిత పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. పుష్పాల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు గంటల తరబడి భారీ క్యూలైన్లలో నిరీక్షించారు.

**ఏడు ప్రదక్షిణలు.. మొక్కుల వెల్లువ**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో సంప్రదాయబద్ధంగా ఏడు ప్రదక్షిణలు చేసి తమ మొక్కులను చెల్లించారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో నామస్మరణ చేస్తూ ఆలయ పరిసరాల్లో భక్తివాతావరణాన్ని నెలకొల్పారు.

**తులాభారాలు, కానుకలు, అన్నప్రసాదం**

దర్శనానంతరం పలువురు భక్తులు తులాభారాలు నిర్వహించి స్వామివారికి కానుకలు సమర్పించారు. అనంతరం ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. అన్నప్రసాద కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**సాంస్కృతిక ప్రదర్శనల సందడి**

భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక సౌరభాన్ని అందించేలా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. భక్తిగీతాలు, నృత్య ప్రదర్శనలు, హరికథలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, (గబ్బర్ సింగ్ రాజు)డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేసినట్లు వారు పేర్కొన్నారు. మొత్తానికి శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తిశ్రద్ధలతో వెల్లివిరిసి, ఆధ్యాత్మిక వాతావరణంలో మరింత వైభవంగా వెలిగిపోయింది.

### అవమానాలను ఆనందంగా భరించిన

# త్యాగమూర్తి సావిత్రి భాయి పూలే..

**అంధ కట్టుబాట్లు, మూఢ ఆచారాలను ఎదిరించి చదువు నేర్పిన తొలి పంతులమ్మ**

**సావిత్రిబాయి పూలే జయంతిని భారత మహిళా విద్యా దినంగా ప్రకటించాలి**

**రామచంద్రపురం నియోజకవర్గ ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల**



**రామచంద్రపురం, ద్రాక్షారామ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశంలోని సామాజిక కట్టుబాట్లను పూర్వపు మూఢ సాంప్రదాయాలను ధిక్కరించి, మొదటి బాలికల పాఠశాల ను స్థాపించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని రామచంద్రపురం నియోజకవర్గ ఎం.బీ.సీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. క్రాంతిజ్యోతి, సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాట్ల మాట్లాడుతూ స్త్రీకి చదువు హక్కు లేని చీకటి కాలంలో మహిళలకు చదువుకోవడం పాపంగా భావించబడేదన్నారు. ఆడవాళ్ళు చదివితే బుద్ధి నశిస్తుందనే అంధ విశ్వాసాలు నరనరాన ఇంకి పోయిన సమాజంలో మహిళలు ఇంటి పనులు, వంట, పిల్లలను పెంచడం వరకు మాత్రమే పరిమితయ్యేవారని గుర్తుచేశారు. కులం, మతం, లింగం పేరుతో విద్యావకాశాల ద్వారాలు మూసివేయబడిన పరిస్థితుల్లో స్త్రీకి చదువు అనేది తప్పనిసరిగా అవసరమని నినదించిన సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో 1848 జనవరి 1న మహారాష్ట్ర లోని పూణే నగరంలో మొట్ట మొదటి బాలికల పాఠశాల ను స్థాపించారన్నారు. ప్రతీ రోజూ బడికి వెళ్ళేటప్పుడు ఆమెపై రాళ్ళు, మలినాలు, వేస్తూ హేళనకు గురి చేసినా, అపహాస్యం, దూషణలు ఎన్ని ఎదురైనా ఆమె అడుగులు ఆగలేదని కొనియాడారు. బాలిక చదువుకుంటే ఒక తరం వెలుగులోకి వస్తుందని ఆమె ప్రకటించారని, ఈ రోజు బాలికలు చదువుకు వారు చేసిన త్యాగాలు కారణమన్నారు. ఆమె జన్మదినమైన జనవరి 3ను భారత జాతీయ మహిళా విద్యా దినంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి వినయ్ కుమార్, పడిడదకల బీమశంకరం, బిల్లకుర్తి స్వామి, గారోజు సూరిబాబు, షేక్ సిద్ధూ, కొల్లపు కామేశ్వరరావు, బి. రామకృష్ణ, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు.

# ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్‌లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలుకు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉత్తమ కార్యకర్త పురస్కారాలను అందించారు. దీనిలో భాగంగా కొత్తపేట 145 బూత్ కన్వీనర్ కొప్పిశెట్టి సత్తిబాబు,వాడపాలెం యూనిట్ ఇంచార్జ్ బండారు వీరరాఘవులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

# విద్యా బాల మందిర్‌లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో సావిత్రి భాయి పూలే 195 జయంతి సందర్భంగా చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త కవయిత్రి, మహిళా హక్కుల కోసం పోరాడినా వీరవనిత, ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి 1848 సంవత్సరంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారు. కుల, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరదారు. వితంతు పునర్వివాలను ప్రోత్సహించారని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

# బి.జె.పి. ఓబీసీ మోర్చా విస్తరణపై బీజేపీ నేతల చర్చ



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మహాలక్ష్మి రావు ర్యాలీ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయంను ఆత్రేయపురం మండల బీజేపీ అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావుతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ భాగవతుల వెంకట రమణ మూర్తి ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం మహాలక్ష్మి రావు, వెంకటేశ్వరరావు ర్యాలీ గ్రామంలో వెంకటేశ్వరరావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం మండలంలో ఓబీసీ మోర్చాను బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడవెల్లి రాంబాబు, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం...

# పేద వాడి ఇళ్లు తొలగింపు

## పంట కాలవ పక్కన ఎన్నో గృహాలు.. పట్టించుకోని అధికారులు





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం మొగల్లమూరు శివర సిరగట్లపల్లి గ్రామంలో సాధనాల రత్న కుమారి అనే ఆమె పంట కాలవ అనుకుని గృహం నిర్మించుకుంటుంది, అలాగే బిరుదుగంటి రాజు కూడా గృహం నిర్మించుకుంటున్నాడు.ఇరిగేషన్ అధికారులకు సమాచారం వెళ్ళడం తో హుటా హుటిన సిరగట్ల పల్లి వచ్చి పోలీసు ప్రొడక్షన్ తో సాధనాల రత్న కుమారి ఇళ్లు ను, బిరుదుగంటి లక్ష్మి నారాయణ (రాజు) ఇల్లు ను తొలగించారు.సిరగట్ల పల్లి గ్రామం లో ఎన్నో గృహాలు పంట కాలవ లోకి ఆనుకుని ఇల్లు లు ఉన్నాయి .బెండమూరులంక పంచాయితీ పరిధిలో రెబ్బనపల్లి గ్రామం లో పంట కాలవ అనుకుని బిల్డింగ్ లు కొత్తగా నిర్మిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని బిరుదుగంటి లక్ష్మీనారాయణ ,సాధనాల రత్నకుమారి ఆరోపిస్తున్నారు.రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న వారికి అండదండలు ఇరిగేషన్ అధికారులు ఉండటంతో, పంట కాలవ ఆనుకుని బిల్డింగ్ లు ఇల్లు లు నిర్మిస్తున్నారు. పేద వాడు రాజకీయం బలం, డబ్బు, లేనివారికి గృహాలను తొలగిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్,నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు స్పందించి పంట కాలవ అనుకుని వున్న గృహాలు అన్ని తొలగించాలని లేని యడల మా గృహాలు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని లేని యెడల హైకోర్టు ను ఆశ్రయిస్తామని బిరుదుగంటి లక్ష్మినారాయణ, సాధనాల రత్నకుమారి,తమ ఆవేదనను ఆరోపించారు.

### ఆంధ్రా గోవా కోకో బీచ్ సంక్రాంతి ఫెస్టివల్ బ్రౌచర్‌ను

# ఆవిష్కరించిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానాం బీచ్ వద్ద జనవరి 14,15,16 తేదీలలో జరుగనున్న ఆంధ్రా గోవా కోకో బీచ్ సంక్రాంతి ఫెస్టివల్ బ్రౌచర్ ను అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు లు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఫెస్టివల్ ను రాష్ట్ర పండుగగా జరపడానికి నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించడానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు ను అభినందించారు. ఈ సంక్రాంతి పండుగ అందరికీ సంతోషాన్ని, ఆహ్లాదాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

# నూటికి నూరు శాతం అర్జీ దారునికి పరిష్కారం చూపాలి



## జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్జీదారుల సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన కౌంటర్లలో సజావుగా నమోదు చేస్తూ అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సత్వరమే స్వీకరించి పరిష్కరించేందుకు నిర్దిష్టమైన కౌంటర్లను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం గోదావరి భవన్ నందు వివిధ శాఖల అర్జీలు నమోదు కొరకు ఏర్పాటుచేసిన కౌంటర్లను ఆమె స్వయంగా పరిశీలించి నిర్వహణపై తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఒక పద్ధతి ప్రకారం చట్టబద్ధంగా నిర్వహిం చాలన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని అర్జీదారులు తమ తమ సమస్యలను రాతపూర్వకంగా సమర్పించి నమోదు చేసుకుంటూ అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కార మార్గాలు పొందాలన్నారు.రెవెన్యూ శాఖ పంచాయతీ రాజ్, మునిసిపల్ శాఖ విద్య శాఖ,వైద్య, ఆరోగ్య శాఖ వివిధ సంక్షేమ శాఖలు కౌంటర్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజావేదిక ద్వారా ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి నూటికి నూరు శాతం పరిష్కారం మార్గాలను చూపుతూ అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొం దించాలన్నారు.దరఖాస్తుల నమోదు ప్రక్రియకై సంబంధిత శాఖ కౌంటర్ల నాశ్ర యించి వారి సహకారంతో నమోదు చేసుకుని అధికారులతో దృష్టికి తెచ్చి తగు పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో పొందాలన్నారు. అవసరమైన పత్రాల ప్రతులు జత చేయాలన్నారు.కౌంటర్లో దరఖాస్తు నమోదు చేసి రిజిస్ట్రేషన్ నంబర్ జారీ చేయబడు తుందన్నా రు.నమోదు చేసిన దరఖాస్తులు సంబంధిత శాఖ అధికారులకు పంపించబ డతాయన్నారు.నిర్ణీత కాలవ్యవధిలో సమస్య పరిష్కార చర్యలు చేప ట్టబడతాయన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నమోదు చేయాలని పరిష్కార్ మార్గాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొత్త మాధవి కలెక్టరేట్ పరిపాలన అధికారి కే విశ్వేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గంటి గ్రామంలో పికెట్ ఏర్పాటు : కొత్తపేట ఎస్ఐ సురేంద్ర కేసు నమోదు



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :** కర్రీ సత్యసాయి నాగ దుర్గారావు తండ్రి శ్రీను గంటి గ్రామం ది 31. 12.25వ తేదీ రాత్రి గంటి వైన్ షాప్ వద్ద చిన్నాన్న అబ్బాయి అయినా కర్రీ దుర్గా మణికంఠ మరియు దేవుడు మహేష్ లతో గంటి పెద్ద పేటకు చెందిన కన్నా , విశాల్, నానీలు గొడవ పడినట్లు ఆ గొడవను పురస్కరించుకుని ది 2.తేదీ సమయంలో కర్రి దుర్గా మణికంఠ రావులపాలెం నుండి ఇంటికి వస్తుండగా గంటి గ్రామం దుర్గమ్మ గుడి సెంటర్ వద్ద విశాల్, కన్నా, నాని అతనిని ఆపి గొడవ పడినట్లు ఫోన్ చేసి చెప్పగా వెళ్లినట్లు ఇంతలో కన్నా తనతో పాటు తెచ్చుకున్న చాకు తో మణికంఠ ను ఎడమ వైపు కడుపులో పొడిచినాడు అంతటా పిర్యాది అడ్డు వెళ్లగా కన్నా పిర్యాదిని ఎడమ కాలుపై పొడిచినాడు.విశాల్, నాని కూడా ఇరువురిని కొట్టినట్లు వెంటనే 108 అంబులెన్స్ లో కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకుని వెళ్లి నట్లు రిపోర్ట్ దీనిపై కొత్తపేట ఎస్ఐ సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటరూ మరియు గంటి గ్రామం లో పికెట్ ఏర్పాటు చేసినారు అని తెలియజేశారు.



# సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటుపడాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసును కత్తిపూడిలోని ఆయన "సాయి ప్రియా హోల్ సేల్ (ట్రేడ్స్) వాణిజ్య సముదాయపు కార్యాలయంలో "ది శంఖవరం (మండలం) ప్రెస్ క్లబ్" నూతన కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసింది. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ది శంఖవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ, అధ్యక్షుడు రేలంగి దొరబాబు, ఉపాధ్యక్షుడు కోలా చంద్రరావు, కార్యదర్శి గుణపర్తి అపురూప్, సంయుక్త కార్యదర్శి బైరా రామారావుతో సహా మిగతా సభ్యులు శ్రీనివాసుకు తమను తాము పరియం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రేలంగి దొరబాబు, కార్యదర్శి గుణపర్తి అపురూప్ లకు సాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించిన చిరు సత్కారం చేసిన జ్యోతుల శ్రీనివాస్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ ఘనంగా అతిధి మర్యాదలు చేశారు. గత దశాబ్దంన్నర కాలంగా పిఠాపురం, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో నిరుపేదలకు ఇతోధిక సహాయం, సహకారాలను అందిస్తూ వస్తున్న వరవడిలో స్థానిక పాత్రికేయులకు కూడా సాయిప్రియ సేవా సంస్థ, అలాగే జనసేన పార్టీ తరఫున అండగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో తగు తోడ్పాటును అందిస్తామని జ్యోతుల శ్రీనివాస్ ఈ సందర్భంగా పాత్రికేయులకు అభయం ఇచ్చారు. సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బోట్ల లోవరాజు, పులి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, నక్కా గంగా నాగేశ్వరరావు, బత్తిన తాతాజీ, గొర్లి నాగేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, మేకల కృష్ణ, పర్వత రామకృష్ణ పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాల విద్యార్థులకు ఉచిత నేత్రవైద్య పరీక్షలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నేటి ఆధునిక తరం పిల్లలు, విద్యార్థులు టీవీలు, మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, ల్యాప్ టాప్ వంటి పరికరాలతోనే తమ ఎక్కువ సమయాన్ని గడుపుతూ ఉన్నారు. నిర్ణీత పరిమితికి మించిన ఎక్కువ సమయాన్ని ఈ దృశ్య, శ్రవణ మాధ్యమాలతోనే కాలక్షేపం చేస్తున్నందు వలన వారు తరచుగా దృష్టి, శ్రవణ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ వాస్తవిక దృష్టాంతాలను దృష్టిలో ఉంచుకున్న భాష్యం విద్యా సంస్థల యాజమాన్యం తమ పాఠశాలల విద్యార్థులు కంటి వైద్య పరీక్షలను పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహించాలని ఆర్జిత విద్యా సేవలతో పాటు సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య సేవలను కూడా అందించాలని ఒక లక్ష్యాన్ని నిర్దేశించు కున్నది. దాన్ని దశలవారీగా అమలు చేస్తూ వస్తున్నది. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి భాష్యం పాఠశాల విద్యార్థులకు కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కంటి వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందించడంతో పాటు, కంటి అద్దాల కోసం సలహాలను కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈగల జయ ధనార్జున మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం మెరుగు పడాలంటే ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, జోనల్ ఇంచార్జ్ వి.గోవిందరాజు ఆదేశాల మేరకే పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, ఉపాధ్యాయులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైమరీ హెచ్ఎం. కాత్యాయిని మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం ద్వారా విద్యార్థుల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డెంటల్ మల్టీ స్పెషాలిటీ అండ్ ఓరల్ క్యాన్సర్ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ డాక్టర్ సౌమ్య, బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ డాక్టర్లు నవ్య, భవ్యలు ఏర్పాటు చేసిన డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముగ్గురు అక్కచెల్లెళ్ళు డాక్టర్లు చదివి ఉద్యోగావకాశాల కోసం తనను సంప్రదిస్తే, ఎక్కడో జాబ్ చేయడం కన్నా మీరే హాస్పటల్ స్థాపించి సేవలందిస్తే యువతకు ఆదర్శంగా నిలవడమే కాకుండా మిగిలిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారవుతారని చెప్పడంతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచులు ఓపెన్ చేసి ప్రజలకు చావాల అందించాలని కోరారు. తమ తల్లిదండ్రులు నేర్పించిన, దయ సహనంతో చికిత్స అందించాలనే ఉద్దేశంతో ట్రీట్మెంట్ విత్ కైండ్ నెస్ ఫిట్నెస్ మల్టీస్పెషల్టి డెంటల్ హాస్పిటల్ తో పాటు ఓరల్ క్యాన్సర్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ప్రారంభించామని... డెంటల్ ట్రీట్మెంట్లో ప్రధానంగా 10 స్పెషలైజేషన్ ఉంటాయని దాంతోపాటు క్యాన్సర్ డయాగ్నస్టిక్స్ సెంటర్లో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందనీ... అలాగే ఒత్తిడిని ఎదుర్కొంటున్న యువతకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కసారైనా తమ హాస్పిటల్ కి వచ్చి విజిట్ చేయాలని డాక్టర్లు భవ్య సౌమ్య నవ్య కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల తల్లిదండ్రులు ఎంవి మల్లికార్జున బాబు, ఎం.శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన మినీ వర్కర్స్

## ఆర్డర్ కాపీలను అందజేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ అర్బన్ పరిధిలో అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన 10 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు జగన్నాధపురం శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయం ఉంది నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డర్ కాపీలను కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అంగన్వాడి మినీ వర్కర్స్కు అందజేశారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ నందు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి సహకరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ జ్యోతి, దయామని, శ్రీ గౌరీ, అరుణశ్రీ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్‌లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

## పౌర సరఫరాల శాఖా డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈరోజు స్థానిక డయిరీఫారమ్ లో గల 96 నెంబర్ రేషన్ షాప్ లో కిలో 20 రూపాయల కు గోదుమ పిండి పంపిణీ పౌర సరఫరాల శాఖా డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆశయాలకు అనుగుణం గా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదలకు నిత్య అవసరం అయిన గోదుమ పిండి నీ బహిరంగ మార్కెట్ లో 50 రూపాయల నుంచి 60 రూపాయలు అమ్ముతున్నారు. కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మంత్రి నాదెండ్ల మనోహర్ గారు ఆదేశాల మేరకు ఈ గోదుమ పిండి నీ కిలో 20 రూపాయల కి ఈ ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా ప్రజలకు అందించాలని ఈ నెల నుంచి జిల్లా కేంద్రం లోని దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గాదె శివ రామ కృష్ణ, చంద్ర శేఖర్, గంగాధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 9 నుండి 11 వరకు సంక్రాంతి సంబరాలు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** పిఠాపురంలో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలు, 9వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన, 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలకు వివిధ శాఖలు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు అధికారులను కోరారు. శనివారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఆయన జిల్లా అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలు, డిప్యూటీ సీఎం పర్యటన, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖలు చేపట్టవలసిన ఏర్పాట్లను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం వేదికగా ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలను సాంస్కృతిక, పర్యాటక శోభ ఉట్టిపడేలా నిర్వహిస్తామని, ఇందులో 27 కళారూపాలకు చెందిన సుమారు 300 కళాకారులు పాల్గొంటారన్నారు. జడ్పి సిఈఓ, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్లు సమన్వయ అధికారులుగా నిర్వహించే వేడుకలకు వివిధ శాఖలు కేటాయించిన ఏర్పాట్లను చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమాలు జరిగే మూడు రోజులు శాంతిభద్రతలు, సమూహాలు, వాహనాల నియంత్రణ, వాహన పార్కింగ్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని, అత్యవసర వెద్య సేవలతో మెడికల్ క్యాంపులు, ఆంబులెన్సను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికలు, త్రాగునీరు, పారిశుద్యం అంశాలను పిఠాపురం మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలు ఏర్పాటు చేయాలని, కల్చరల్ ఈవెంట్స్ నిర్వహణ కాకినాడ ఆర్డిఓ పర్యవేక్షించాలని కోరారు. కళాకారుల రవాణాకు అవసరమైన వాహనాలను డిటిసి, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఏస్ఈ ట్రాన్స్కో సమకూర్చాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, మీడియా కవరేజి ఏర్పాట్లను డిఐపిఆర్ఓ చేపట్టాలని కోరారు. సంబరాల్లో వ్యవసాయ, పట్టు, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, ఐసిడిఏస్ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, డిఆర్డిఏ పిడి ఈ స్టాళ్ల ఏర్పాట్లు చూడాలన్నారు. వేడుకలలో గోపూజ, పిల్లలకు భోగిపళ్ళు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, పిండివంటలు, ఎడ్ల బండ్లు, పతంగులు, సంగిడీలు, రంగోలీలు వంటి అంశాలను ఎండోమెంట్స్, ఐసిడిఎస్, పంచాయితీ, మెప్మా, క్రీడలు, వ్యవసాయశాఖల అదికారులు ఏర్పాటు చేయాలన్నారు. భోజన, అల్పాహార ఏర్పాట్లను పౌరసరఫరాల అధికారులు చేపట్టాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు ఉంటుందన్నారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 9వ తేదీన జిల్లాలో పర్యటించి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారని, ఉదయం పిఠాపురంలో సభావేదిక వద్ద, మధ్యాహ్నం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిస్తారని డిఆర్ఓ తెలియజేశారు. డిప్యూటీ సీఎం పర్యటనకు హెలిపాడ్లు, భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ఈ నెల 26వ తేదీన కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడులను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ద్వారా ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ వెంకట్రావు అధికారులను కోరారు. సాంప్రదాయ పోలీస్ కవాతు, జెండా వందనం, ముఖ్య అతిధి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ఉత్తమ సేవలకు అభినందన, స్టాళ్ల ప్రదర్శన తదితర అంశాలను ఆయా శాఖలు పటిష్టంగా చేపట్టాలని వేం వెంకటరావు కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎస్ శ్రీనివాస్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, ఎస్బి డిఎస్పి కెవి సత్యన్నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో టిడ్కో గృహాల సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు

## ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపడతామని ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం ఆయన నగరంలోని దుమ్ములపేట ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. పర్లవపేట ప్రాంతాల్లోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మెయిన్ డ్రైనేజ్‌కు సరైన ఔట్‌లెట్ లేకపోవడంతో మురికి నీరు బయటకు వెళ్లే అవకాశం లేక గృహ సముదాయాల మధ్యనున్న ఖాళీ ప్రదేశంలోనే నిల్వ అవుతోందని, దీంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని వివరించారు. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కమిషనర్‌కు, వీధిలైట్లు సరిగా వెలగడం లేదన్న సమస్యను కూడా నివాసితులు తెలియజేశారు. ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రధానంగా నాలుగు సమస్యలను గుర్తించామని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల మురికి నీరు పారే వీలులేకపోతున్న విషయంపై తక్షణ చర్యలు తీసుకుంటామని, దీనికి సంబంధించి ఏఈకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే వీధిలైట్ల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలువలపై ఆక్రమణలను కూడా గుర్తించామని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. నగరాన్ని అభివృద్ధి-సుందరీకరణ దిశగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన అనంతరం రాజీవ్ గృహకల్ప సముదాయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. అక్కడ వాష్‌బేసిన్ వద్ద కుళాయి సరిగా లేకపోవడాన్ని గుర్తించి, తక్షణమే కొత్త కుళాయి అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఈఈ కనకారావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, వాటర్ వర్క్స్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో పంచాయతీ కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలి

## పంచాయతీ కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో అనేక మండలాల్లో పంచాయతీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు బకాయి పెట్టి ఉన్నవని తక్షణమే బకాయి వేతనాలను చెల్లించాలని కోరుతూ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ పత్రిక ప్రకటనలో పంచాయతీ అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం గ్రామాలను శుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులకు చాలా మండలాల్లో వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదు. పంచాయతీల ఆదాయాలు లేవని బిల్స్ వసూలు కావడం లేదని రకరకాల కారణాలు చెప్పి కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. ఈ జీతాలు బకాయిల విషయమై అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారానికి కృషి నామమాత్రంగా ఉంది. మరోపక్క పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేస్తున్న వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంపుదల చేయడం లేదు. పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా పంచాయతీలలో కార్మికులకు అమలు చేయడం లేదు. కొన్ని పంచాయతీలలో అధికారులపై ఒత్తిడి తీసుకువస్తే కొంతమందికి పిఎఫ్, ఈఎస్ఐ కడుతున్నారు. పంచాయతీ రంగానికి బాధ్యత వహించే మన కాకినాడ జిల్లా మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అయినా దృష్టి పెట్టి వేతనాల పెంపుదలకు సరైన టైంలో వేతనాలు చెల్లించేలాగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. 010 పద్దు ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని పే స్కేల్ పెంపుదల చేసి జీతాలు ఇవ్వాలన్నారు. సంక్రాంతి పండుగ దగ్గర పడుతుంది కానీ వేతనం లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో సంక్రాంతి అంటే పెద్ద పండుగ ఈ పండగ కైనా వేతనాలు ముందుగా చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్మికులను కలుపుకొని పెద్ద ఉద్యమం చేయడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు.

# చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే బండారు నూకాంబికా అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ వీరి అప్పారావు, ఈవో వీర్రాజు చౌదరి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ముఖ మండప నిర్మాణానికి చింతలూరు గ్రామానికి చెందిన గన్ని సూర్య ప్రభాకర చౌదరి (సూరి బాబు), వెంకటరమణ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూ.1,00,116లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వీరి అప్పారావు కార్యనిర్వాహణాధికారి ఉండవల్లి వీర్రాజులకు అందజేశారు. దాతలను ఎమ్మెల్యే అభినందించారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం సందర్భంగా శనివారం అమలాపురం మండలంలోని బండారులంక హై స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు కు ఉపాధ్యాయినులకు ఏపిటిఎఫ్ 1938 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ప్రధానోపాధ్యాయు రాలు, ఎస్. బాలని ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందించడమైనది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు స్వీట్లు పంచడం అయినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జి. వి.వి సత్యనారాయణ, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం కోసం గ్రామంలో పీస్ కమిటీ ఏర్పాటు : ఎస్పీ రాహుల్ మీనా




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యస్ పి రాహుల్ మీనా ఆదేశాలు మేరకు కొత్తపేట మండలం గంటి గ్రామంలో కొత్తపేట డి యస్ పి సుంకర మురళి మోహన్ రావులపాలెం రూరల్ సి ఐ.సి హెచ్ విద్యా సాగర్, కొత్త పేట యస్ ఐ జీ సురేంద్ర,కొత్తపేట తహసీల్దార్ వై రాంబాబు కలిసి గంటి గ్రామం లోజరిగిన హత్య ప్రయత్నం గురించి గ్రామం లో ప్రశాంత వాతావరణం కోసం గ్రామం లో పీస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ లో గంటి గ్రామం కాపు కమ్యూనిటీ పెద్దలు, యస్ సి మాల కమ్యూనిటీ పెద్దలు పాలుగొనడం జరిగింది. జరిగిన సంఘటన పై ఎటువంటి అపోహలు తావు లేకుండా ఉద్రిత వాతావరణం లేకుండా జరిగిన సమస్య ను పరిష్కరించుటకు అందరూ కూడా శాంతి యుతంగా ఉండాలని కొత్తపేట డి యస్ పి హెచ్చరించడమైంది ఈ విషయం పై గంటి గ్రామం లో శాంతి భద్రతల నిమిత్తం ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగ కుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే అధికారులు తో మాట్లాడి సమస్య పరిష్కరించు కోవాలని, ఎటువంటి అపోహలకు , ఉద్రిత లకు తావు లేకుండా ఉండాలి అని సూచిండమైందని యాస్ ఐ సురేంద్ర తెలియజేశారు.

# ఆలమూరు భట్టీశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆలమూరులో అత్యంత పురాతనమైన, దక్షిణ భారతదేశంలో ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన విక్రమభట్టీశ్వరస్వామి వారి ఆలయాన్ని బండారు సత్యానందరావు శనివారం నాడు దర్శించుకున్నారు. ధనుర్మాసం ఆరుద్ర దర్శనం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారుకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాళ్ళకూరి సూరిపండు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,తెదేపా మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావులకు తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ఈదల రాంబాబు. సొసైటీ ప్రెసిడెంట్ వంటిపల్లి సతీష్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈదల నల్ల బాబు. రామానుజుల శేషగిరిరావు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు. వంటపాటి అర్జున. నెల్లి చిన్న. అనుసూరి గోవిందు. గుత్తుల కిరణ్. వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.





### మహిళలు పనిచేసే చోట

# ఒత్తిడి లేని వాతావరణం కావాలి

**విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు అవసరం - రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు పనిచేసే ప్రతి ప్రాంతంలో వారికి సురక్షితమైన, ఒత్తిడి లేని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ (క్యాబినెట్ ర్యాంక్) డాక్టర్ రావిపాటి శైలజ స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, నేటి మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు సమతుల్యంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని, ఇందుకు కుటుంబ సభ్యులు, కార్యాలయాల్లోని తోటి ఉద్యోగులు వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. మహిళలు తమకు కలిగిన హక్కులు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో మార్గనిర్దేశం చేయాలని అన్నారు. సమాజంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లింగ భేదం కనిపిస్తోందని, ఆడ-మగ అనే తేడా లేకుండా సమానంగా పని విభజన ఉండే విధంగా దృక్పథం మారాలని సూచించారు. విద్యార్థులను బాధ్యతగల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అందుకే వారు విద్యతో పాటు నైతిక విలువలను కూడా బోధించాలన్నారు. అదేవిధంగా మహిళలు ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతవిద్య మండలి అధికారి కృష్ణవేణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్.కె., ఐసిడిఎస్ పిడి టి.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

### 45వ వార్డులో అంగరంగ వైభవంగా

# మహిళలు రంగవల్లుల పోటీలు

**మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే పోటీలు నిర్వహణ - మహిళలకు విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి,కొయ్యల రమణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరం స్థానిక 45వ వార్డులో వార్డు కార్పొరేటర్ కొయ్యల రమణ ఆధ్వర్యంలో రంగవల్లుల (ముగ్గుల)పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల కు 300 మందికి పైగా మహిళలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలకు టీడీపీ మహిళా నాయకురాలు కప్పల వెలుగు కుమారి,కోసూరు చండీప్రియ, కరణం లక్ష్మీ, వీరు న్యాయ నిర్ణేతలుగా పారదర్శకంగా వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,రాష్ట్ర నాయకులు కాశీ నవీన్ కుమార్, నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, చాపల చిన్ని రాజు, బంగారు నాగేశ్వరరావు,స్థానిక టీడీపీ నాయకులు,వార్డు సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే బత్తుల చేతుల మీదగా రైతులకు కొత్త పట్టా దారు పాస్ పుస్తకాలు పంపిణీ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో రీ సర్వే చేయబడి ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్స్ తో కూడిన పాసుపుస్తకాలు గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలను రక్షించండి...

**- హిందూ ధర్మాన్ని పరిరక్షించండి : మాజీ ఎంపీ మార్గాని భరత్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కలియుగ దైవమైన తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలో గోవిందరాజులు గుడి వద్ద మందు బాబు వీరంగం గోపురం మీదకి ఎక్కి తనకి మందు కావాలని అడిగిన దుర్మార్గపు నిర్వాకం. రాష్ట్రంలో మద్యం ఏరులే పారుతుంది, ఇరవైనాలుగు గంటలు మద్యం విక్రయం జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం.. అష్టాదశ పీఠాల్లో 12వ పీఠమైన ద్రాక్షారామ గుడి వద్ద కపిలేశ్వరుడి లింగాన్ని ధ్వంసం చేసిన సంగతి విదితమే తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యుడు ఈ ధ్వంసం చేశారు అని తెలియ వచ్చింది పైగా వేరే ఒక లింగాన్ని తీసుకుని వచ్చి విభూది పూసిన ఈ చర్యలను ఏమంటారు, ఈ ప్రభుత్వం హిందూ ధర్మాన్ని మంటగలిపే చర్యలు చేస్తున్న నిందితులపై ఏ విధమైన చర్యలు లేవు. తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని పెద్ద రాద్ధాంతం చేస్తున్నారు ఈ ప్రభుత్వం, కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కల్తీ జరిగిన వాస్తవమే పామాయిల్ అయితే కలిసింది కానీ దీంట్లో ఏ రకమైన జంతువుల కొవ్వు కలపలేదు అని నిర్ధారణ చేసినా కూడా ఈ కూటమి ప్రభుత్వం దానిని జగన్ ప్రభుత్వం పై అవాకులు, చవాకులు పేలుతున్నారు. కృష్ణా పుష్కరాల సమయంలో 44 దేవాలయాలను ధ్వంసం చేయడం. అలాగే గోదావరి పుష్కరాల సమయంలో 28 మంది భక్తుల ప్రాణాలు పోవడానికి గల కారణం ఈ చంద్రబాబు నాయుడు నిర్వాకం ఆ సమయంలో పబ్లిసిటీ పిచ్చితో ఏమి చేశారో ప్రజలందరికీ తెలుసు...అప్పుడు జగనన్న ప్రభుత్వ హయాంలో రామ పాద క్షేత్రంలో శివలింగ ధ్వంసం జరిగిన తర్వాత వేదపండితులతో సంప్రోక్షణ చేయించి వేదమంత్రాలతో శివలింగాన్ని పునఃప్రతిష్టించడం జరిగింది. ఇదీ మా జగనన్న ప్రభుత్వం హిందూ ధర్మాన్ని ఎంత గౌరవిస్తుంది అన్న దానికి నిదర్శనం. ఈ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన భారతీయ జనతా పార్టీ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ ఎందుకు ముందుకు రావడం లేదు, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా జరుగుతున్న పరిణామాలను నిలదీసి ఎందుకు ప్రశ్నించడం లేదు. ఇప్పుడు వైసీపీ పార్టీ తరఫున ప్రస్తుతం బేషరతుగా ప్రజలు హిందూ మనోభావాలను గౌరవిస్తూ క్షమాపణ కోరాలని కోరుతున్నాం.

# సావిత్రీబాయి పూలే మహిళలందరికీ మార్గదర్శి



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జీ ప్రిన్సిపాల్ ఏ.వెంకట రమణ అధ్యక్షతన తొలి మహిళ ఉపాధ్యాయరాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జీ ప్రిన్సిపాల్ ఏ.వెంకట రమణ మాట్లాడుతూ విద్యతోనే మహిళా విముక్తి సాధ్యమని ఉద్యమించిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అన్నారు. 1848లో పూణె లోని భీ దే వాడ లో బాలికల పాఠశాలను స్థాపించి మహిళా అభ్యున్నతికి దారి చూపిన తొలి మహిళ ఉపాధ్యాయరాలు సావిత్రీబాయి పూలే మహిళలు అందరికీ మార్గదర్శి అన్నారు. సావిత్రీబాయి పూలే ను విద్యార్థినులు అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో వై.శివ కుమారి,సి.శాంతి సుధ, కె.రాజ్యలక్ష్మి,జీ అక్షయ జ్యోతి, టి.సుహాసిని, ఎన్. కళ్యాణి దేవి, ఏ.జ్యోతి, ఎస్. సుధ వున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్కే. అలీముద్దీన్, వి. ఎస్. శేఖర్ బాబు, కె . పెద్దబ్బులు,కె.వెంకట్రావు, వై.రాజేష్, పి.సూర్య, జె. గంగాధర్, రామాంజనేయరావు, ఉమాశంకర్, డి. భాస్కర రావు, ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జైపాల్ సింగ్ ముండాకు ఘన నివాళులు

**రంపచోడవరం జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలి - ఆదివాసి నేతలు సూర్యనారాయణ, తెల్లం శేఖర్ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జనవరి 3న భారత రాజ్యాంగ సభ సభ్యులు జైపాల్ సింగ్ ముండా 123 వ జయంతి నుండి జనవరి 26న రిపబ్లిక్ డే వరకు ఆదివాసీల హక్కుల ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆదివాసీ మహాసభ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు నివాళులర్పించిన అనంతరం చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సూర్యనారాయణ మాట్లాడుతూ రంపచోడవరం జిల్లాకు బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన తొలి గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధులు కారం తమ్మన్నదొర జిల్లాగా ప్రకటించాలని జనవరి 5న జరిగే గ్రామ సభలలో తీర్మానించాలని విజ్ఞప్తి చేశారు. 1839లో బ్రిటిష్ వారిపై దాడి చేసి 12 మందిని హతమార్చిన చరిత్ర ఆయనకు ఉందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తమన్న దొర త్యాగాన్ని గుర్తించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావేత్తగా, క్రీడాకారునిగా, ఉద్యమకారునిగా, రాజకీయ నాయకునిగా, భారత రాజ్యాంగసభ సభ్యునిగా జీవితాంతం ఆదివాసీల హక్కులకోసం పోరాడి వారి హక్కులు భారత రాజ్యాంగంలో చేర్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆదివాసీ మహాసభ వ్యవస్థాపకులు జైపాల్ సింగ్ ముండా అని కొనియాడారు. నిరంతరం ఆదివాసీల హక్కుల కోసం పనిచేస్తున్న న్యాయవాది, ఐలాజ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి.యస్. అజయ్ కుమార్ పై అనకాపల్లి జిల్లా పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ కన్వీనర్ తెల్లం శేఖర్,పోలవరం జిల్లాకు చెందిన అరగంటి నాగిరెడ్డి, కారం శ్రీనివాస్ దొర, ముర్ల నాగమణి, నడిపుడి గాంధీరెడ్డి, అందాల పోసమ్మ, మడకం సంకురమ్మ, పూనెం బాబూరావు, ఏలూరు జిల్లా నుండి కారుకొండ అబ్బాయిరెడ్డి, సరియం విజయరత్నకుమారి, గిన్నేపల్లి వెంకట రెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి, కాకినాడ జిల్లా నుండి జర్తా సరస్వతి, జీడెం నాగేశ్వరరావు, జర్తా బాలరాజు, ఆపూరి అప్పారావు, లోతా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే

అక్షర బాణాలు సంధించి
పిరికితన మూలలను కూల్చేసిన ధీశాలివి

అక్షర జ్ఞాన అమృతధారలతో
మహిళల జీవితాన ఆనందము
నింపిన వెలుగు జ్యోతివి

బాల్య వివాహాలు ఎదిరించి
చదువులను కానుకగా ఇచ్చిన
చదువులతల్లివి నీవు

సమాజపు చీకట్లను చేండాడి
అతివల్లో జ్ఞాన కాంతిని నింపిన
విప్లవ జ్యోతివి నీవు

అక్షరం ముక్క నోచుకోని కాలాన
ఎన్నో అడ్డంకులు అవమానాలు
ఎదురైన వెనకడుగు వేయకుండా
మహిళా అభ్యున్నతికి కృషిచేసిన ధీరవనితవు

తొలి మహిళాఉపాధ్యాయురాలుగా
స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటినావు

వితంతువుల కన్నీళ్లు తుడిచి
అక్షర మాత్ర వేసి సమాజ కట్టుబాట్లు
తుంచేసి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించిన
కరుణామూర్తివి

సావిత్రి భాయి పూలే గారి జయంతి సందర్భంగా
మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.



రచన
మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం
చరవాణి 9347042218

### విముక్తికి మార్గం విద్య అని నిరూపించిన మూర్తి

# సావిత్రిబాయి పూలే

**ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆధునిక విద్యా భారతి, వైతాళికురాలు సావిత్రిబాయి పూలే 195 జయంతోత్సవం వేడుకలు స్థానిక గణేష్ చౌక్ ప్రభుత్వ బీసీ సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ నాయకులు కె.కె. సంజీవరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళలు దళితులు శూద్రులు చదువు పొందకూడదని కఠినమైన ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నిటినీ చేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్యశాలి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ బీసీ సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహములో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘాల నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, వసతి గృహ సంక్షేమ అధికారిని వాణి కృష్ణ, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నరసన్నకు తలనీలాలు సమర్పించి

# ప్రత్యేక పూజలు చేసిన జక్కంపూడి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రతి ఏడాది తలనీలాలు సమర్పించి స్వామి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా వస్తుందని వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. శనివారం జక్కంపూడి రాజా, పలువురు వైకాపా నాయకులు కోరుకొండ నరసన్నకు తలనీలాలు సమర్పించి, నరసన్న నామస్మరణలతో కొండపైకి వెళ్లి స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు జక్కంపూడికి వేద మంత్రోచ్ఛరణలతో, వేద ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ ప్రజలు స్వయంభు శ్రీ నరసన్న సన్నిధిలో జన్మించడం పూర్వజన్మ సుకృతమన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ, నరసన్న ఆశీస్సులతో వారి అభీష్టాలు సిద్ధించి ఆయురారోగ్య ఐశ్వర్యలతో ప్రజలందరూ తులతూ గలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు క్రి నాగేశ్వరరావు, గణేశుల పోశయ్య, బొండాడ చందు, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, నేతుల చిన్ని, పసుపులేటి బుల్లియ్య నాయుడు, కోయిడాల స్వర్ణకుమారి నానాజీ, తనకాల నూకరాజు, సూరిశెట్టి కుటుంబరావు, కటకం బాబ్జి, కోడినాగుల వెంకటేశ్వరరావు పలువురు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలకు ఆదిలోనే హంసపాదు

**- పోలీస్ అనుమతులు లేకపోవడంతో నిలిచిన ఎడ్లబళ్ళ పోటీలు**
**తల్లాడేళ్ళిన రైతులు- ఆవేదన చెందిన గ్రామస్తులు**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎడ్లబండ్ల పరుగుల పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఎడ్లబళ్ళ పరుగుల పోటీలకు ఆదిలోనే హంసపాదు అన్న చందనంగా అనుమతులు లేవంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నిర్వాహకులు ప్రత్యన్మయం లేక పోటీలను రద్దు చేశారు. అయితే గత రెండు వారాల నుండి ఎస్ డి ఆర్ వెంచర్స్ అధినేత ధనరాజు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఎడ్లబళ్ళ పరుగులు పోటీలకు లక్షలాది రూపాయలు వెచ్చించి కార్యక్రమానికి రంగం సిద్ధం చేశారు. మరోవైపు సుదీర్ఘ ప్రాంతాల నుంచి ఆసక్తిగల రైతులు తమ ఎడ్లబళ్ళతో పది రోజులు ముందే విచ్చేసి గుడారాలు ఏర్పాటు చేసుకొని తమ ఎడ్లకు ఎముకలు కొరికే చలిలోను శిక్షణ ఇచ్చామని, ఈరోజు పోటీలు జరగవలసి ఉండగా అనుమతులు లేవంటూ పోలీసులు వచ్చి వెళ్లగొట్టడం మనసును తీవ్రంగా బాధించిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సొంత నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఎడ్ల పోటీలు జరగబోతున్నాయని, దగ్గర్లో జరిగే పోటీలను కుటుంబసభ్యులతో తిలకించి, ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు తమ జీవితంలో మరపరాన్ని మధురానుభూతులకు తూట్లు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాహకులు ధనరాజ్ మాట్లాడుతూ రైతు బిడ్డనైనా తాను రైతులు అందరితో కలిసి మన నియోజకవర్గంలో కార్యక్రమాన్ని తలపెట్టానని, 15 రోజుల ముందే పోలీస్ అనుమతులకు దరఖాస్తు చేశామని, 90శాతం ఏర్పాట్లు పూర్తి చేశాక పశువుల పోటీలకు కూడా ఒకరోజు ముందు అనుమతులు లేవండం మనసును తీవ్రంగా బాధించిందన్నారు. ఎంతో ఆసక్తితో ఉత్సాహంగా వచ్చిన ఎడ్లబళ్ళ రైతులు, వ్యాపారస్తులు కన్నీరు వెలబుచ్చారు. ఈ కార్య క్రమంలో రైతులు తదితరు పాల్గొన్నారు.

### పుష్కర యాత్రికులు, సందర్శకులకు

# తగిన ఏర్పాట్లు చేయండి : బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో రానున్న రాజమహేంద్రవరం గోదావరి పుష్కరాలకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు సందర్శకులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తారని వారికి తగిన ఏర్పాట్లు చేయాలని రాజా నగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం రాజమహేంద్రవరం జనసేన పార్టీ కార్యాలయంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారులతో పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పుష్కరాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకులు పెద్దఎత్తున విచ్చేస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధితశాఖల అధికారులు వాటికి సంబంధించిన ప్రతిపాదనలు,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ అధికారి సుబ్బారావు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎఇ కళ్యాణ్, ఇఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ జోకర్ లుక్ అందుకే..

## రాజా సాబ్ 2 గురించి లీక్ చేసిన డైరెక్టర్ మారుతీ..





ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో రాజాసాబ్ ఒకటి. చాలా సంవత్సరాల తర్వాత డైరెక్టర్ మారుతీ తెరకెక్కిస్తున్న హారర్ అండ్ కామెడీ డ్రామా. ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తుండగా.. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీని సంక్రాంతి పండక్కి రిలీజ్ చేయనున్నారు మేకర్స్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ ది రాజాసాబ్. డైరెక్టర్ మారుతీ తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ డ్రామాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. భారీ గ్రాఫిక్స్, భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. చాలా కాలం తర్వాత డార్లింగ్ మరోసారి తనదైన కామెడీతో ఆకట్టుకోనున్నాడు. దీంతో ఈ మూవీని చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేయనున్నారు. దీంతో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. రాజా సాబ్ ప్రమోషన్స్ ఎంతో వేగంగా జరుగుతున్నాయి. చిత్రయూనిట్ వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే డైరెక్టర్ మారుతీ సైతం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రాజా సాబ్ 2 గురించి ఆసక్తికర విషయాన్ని లీక్ చేశారు. తన తెలియకుండానే రాజాసాబ్ గురించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ జోకర్ లుక్ గురించి ప్రశ్నించగా.. ఒక ఐకానిక్ పాత్రను మళ్లీ చేయడానికి స్టార్స్ ముందుకు రారు. అందుకు ప్రభాస్ ను ఎలా ఒప్పించారు అని అడిగారు. ఇందుకు డైరెక్టర్ మారుతీ మాట్లాడుతూ.. "ప్రభాస్ జోకర్ లుక్ లో కనిపించడానికి పెద్ద కథే ఉంది. అది రాజాసాబ్ పార్ట్ 2లో ఉంటుంది. ఆ లుక్ కు సంబంధించిన ప్రాధాన్యతను ప్రభాస్ కు చెప్పాను.. ఆయన ఒప్పుకున్నాడు" అని అన్నారు. దీంతో మాట్లాడుతూనే రాజా సాబ్ పార్ట్ 2 ఉంటుందని చెప్పేశాడు. ప్రస్తుతం డైరెక్టర్ మారుతీ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ప్రభాస్ ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు.

సినీ వాయిస్ CINEMA

# క్యూట్ స్మైల్.. కవ్వించే కళ్లు..!



**అనుపమ అందానికి ఫిదా అవ్వకుండా ఉంటారా.!!**

అందాల భామ అనుపమ పరమేశ్వరన్.. ఎంతో మంది డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ భామ క్రేజ్ మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. ఈ చిన్నది విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ అలరిస్తుంది. అందాల భామ అనుపమ పరమేశ్వరన్.. ఎంతో మంది డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ భామ క్రేజ్ మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. ఈ చిన్నది విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ అలరిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ మెప్పిస్తుంది అనుపమ పరమేశ్వరన్. మలయాళ మూవీ ప్రేమమ్ సిని మాతో పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో అఆ సినిమాతో పరిచయమైంది. ఆతర్వాత ప్రేమమ్ సినిమాలోనూ నటించింది. దాంతో ఈ బ్యూటీకి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. మొదట్లో స్కిన్ షోకు దూరంగా ఉంటూ సినిమాలు చేసింది ఈ భామ. ఆతర్వాత డీజే టిల్లు సినిమాలో కాస్త గ్లామరస్‌గా కనిపించింది ఈ వయ్యారి. టిల్లు స్క్వేర్ సినిమాలో హాట్ లుక్‌లో కనిపించిన అనుపమను చూసి అభిమానులు షాక్ అయ్యారు. ప్రస్తుతం ఈ భామ ఆచి తూచి సినిమాలు చేస్తుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటుంది. సినిమాలతో ఆకట్టుకుంటూనే సోషల్ మీడియాలోనూ కవ్విస్తుంది. నెట్టింట యాక్టివ్‌గా ఉండే అనుపమ రెగ్యులర్‌గా ఫోటోలు, రకరకాల వీడియోలు షేర్ చేస్తూ మెప్పిస్తుంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను పంచుకుంది.

క్రీడా వాయిస్

# పాపం శుభ్‌మన్ గిల్..

## గ్రౌండ్‌లోకి వస్తాడనుకుంటే బెడ్ ఎక్కాడు.. నీ టైం బాలేదు బాసూ



టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. గాయం నుంచి కోలుకుని మైదానంలోకి అడుగుపెడతారనుకున్న తరుణంలో గిల్ మరోసారి అనారోగ్యం బారిన పడ్డారు. విజయ్ హజారే ట్రోఫీ ద్వారా ఫామ్‌లోకి రావాలని భావించిన గిల్‌కు ఫుడ్ పాయిజనింగ్ శాపంగా మారింది. టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. గాయం నుంచి కోలుకుని మైదానంలోకి అడుగుపెడతారనుకున్న తరుణంలో గిల్ మరోసారి అనారోగ్యం బారిన పడ్డారు. విజయ్ హజారే ట్రోఫీ ద్వారా ఫామ్‌లోకి రావాలని భావించిన గిల్‌కు ఫుడ్ పాయిజనింగ్ శాపంగా మారింది. శనివారం సిక్కింతో జరగాల్సిన మ్యాచ్‌కు ముందు భోజనం వికటించడంతో ఆయన జట్టుకు దూరమయ్యారు. సరిగ్గా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ కోసం జట్టును ఎంపిక చేసే రోజే ఈ ఘటన జరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. గాయం కారణంగా కొంతకాలంగా ఆటకు దూరంగా ఉన్న శుభ్‌మన్ గిల్.. పంజాబ్ తరపున విజయ్ హజారే ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలనుకున్నారు. ఇందులో భాగంగా శనివారం (జనవరి 3) సిక్కింతో జరిగే మ్యాచ్ కోసం ఆయన చండీగఢ్ నుంచి జైపూర్ చేరుకున్నారు. అయితే మ్యాచ్‌కు ముందు ఆహారం తీసుకున్న తర్వాత గిల్ ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. స్పోర్ట్‌స్టార్ కథనం ప్రకారం.. ఆయన తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్‌తో బాధపడుతున్నారని, అందుకే మ్యాచ్ ఆడలేకపోయారని తెలిసింది. గిల్ అనారోగ్యంపై ఆందోళన కలగడానికి మరో ముఖ్య కారణం ఉంది. న్యూజిలాండ్‌తో త్వరలో జరగబోయే వన్డే సిరీస్ కోసం టీమిండియాను ఇవాళే ఎంపిక చేయాల్సి ఉంది. వన్డే ఫార్మాట్‌లో జట్టు కెప్టెన్‌గా ఉన్న గిల్.. సిరీస్ నాటికి కోలుకుంటారా? లేదా? అన్నది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. గతేడాది అక్టోబర్‌లో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గిల్ దురద ృష్టం వెంటాడుతూనే ఉంది. సౌతాఫ్రికా సిరీస్‌కు గాయం వల్ల దూరమవ్వగా.. ఇప్పుడు అనారోగ్యం చుట్టుముట్టింది. గిల్‌తో పాటే మ్యాచ్ కోసం వచ్చిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ మాత్రం అదరగొడుతున్నారు. గిల్ అందుబాటులో లేకపోయినా, అర్ష్‌దీప్ తన స్పెల్ మొదలుపెట్టిన తొలి రెండు ఓవర్లలోనే వికెట్లు తీసి పంజాబ్ జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. గిల్ మాత్రం ఇప్పుడు జనవరి 6న గోవాతో జరిగే తదుపరి మ్యాచ్ వరకు వేచి చూడాల్సిందే. ఒకవేళ అప్పటికి కూడా గిల్ కోలుకోకపోతే న్యూజిలాండ్ సిరీస్‌లో ఆయన ఆడటం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ గతేడాది కాలంగా కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడగలిగారు. కెప్టెన్సీ హోదాలో ఉండి కూడా జట్టుకు దూరం కావడం సెలక్టర్లను ఆలోచనలో పడేస్తోంది. ఫిట్‌నెస్ సమస్యలు ఇలాగే కొనసాగితే కెప్టెన్సీ విషయంలో బీసీసీఐ ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం ఉంది. గిల్ త్వరగా కోలుకుని మళ్లీ తన క్లాస్ బ్యాటింగ్‌తో ఫ్యాన్స్‌ను అలరించాలని అందరూ కోరుకుంటున్నారు.

# 6,6,6,6,6,4..హార్దిక్ ఊచకోత..

## 62 బంతుల్లో 66 పరుగుల నుంచి..ఒక్క ఓవర్లోనే సెంచరీ పూర్తి!



రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో శనివారం (జనవరి 3) విదరతో జరిగిన ఈ మ్యాచ్‌లో బరోడా జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. కేవలం 71 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి తడబడుతున్న సమయంలో 7వ నంబర్ బ్యాటర్‌గా హార్దిక్ పాండ్యా క్రీజులోకి వచ్చాడు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మళ్ళీ పాత రోజులను గుర్తుకు తెచ్చాడు. 2026 టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గర పడుతున్న తరుణంలో, తాను ఎంతటి ప్రమాదకరమైన ఆటగాడినో మరోసారి నిరూపించాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బరోడా తరపున బరిలోకి దిగిన హార్దిక్, విధ్వంసకర బ్యాటింగ్‌తో విదర్ బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లోనే మెరుపు సెంచరీ బాదడమే కాకుండా, ఒకే ఓవర్లో వరుసగా 5 సిక్సర్లు బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. ఈ ఇన్నింగ్స్‌తో హార్దిక్ తన వన్డే (లిస్ట్-ఏ) కెరీర్‌లో తొలి సెంచరీని నమోదు చేయడం విశేషం. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో శనివారం (జనవరి 3) విదరతో జరిగిన ఈ మ్యాచ్‌లో బరోడా జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. కేవలం 71 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి తడబడుతున్న సమయంలో 7వ నంబర్ బ్యాటర్‌గా హార్దిక్ పాండ్యా క్రీజులోకి వచ్చాడు. మొదట తన అన్న క ృనాల్ పాండ్యాతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన హార్దిక్, క ృనాల్ (65 పరుగుల భాగస్వామ్యం తర్వాత) అవుట్ అయ్యాక తన విశ్వరూపాన్ని చూపించాడు. అప్పటివరకు నెమ్మదిగా ఆడిన హార్దిక్, ఒక్కసారిగా గేర్ మార్చి బౌండరీల వర్షం కురిపించాడు. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చూస్తుంటే విదర్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోలేదు. ముఖ్యంగా ఇన్నింగ్స్ 39వ ఓవర్ వేసిన పి.ఆర్. రేఖాడేను హార్దిక్ టార్గెట్ చేశాడు. ఆ ఓవర్లో వరుసగా ఐదు బంతులకు ఐదు భారీ సిక్సర్లు బాది మైదానాన్ని షేక్ చేశాడు. చివరి బంతికి ఫోర్ కొట్టడంతో ఆ ఒక్క ఓవర్లోనే ఏకంగా 34 పరుగులు వచ్చాయి. ఆ ఫోర్‌తోనే హార్దిక్ తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ మెరుపు దాడితో బరోడా స్కోరు బోర్డు ఒక్కసారిగా పరుగులు పెట్టింది. సెంచరీ తర్వాత కూడా హార్దిక్ జోరు తగ్గలేదు. కేవలం 92 బంతుల్లోనే 133 పరుగులు చేసి తన లిస్ట్-ఏ కెరీర్‌లో అత్యధిక స్కోరును నమోదు చేశాడు. ఈ అదుతే ఇన్నింగ్స్‌లో మొత్తం 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. గతంలో లిస్ట్-ఏ క్రికెట్‌లో హార్దిక్ అత్యధిక స్కోరు 92 పరుగులు కాగా, ఇవాళ దాన్ని అధిగమించి సెంచరీ మార్కును అందుకున్నాడు. హార్దిక్ మెరుపులతో బరోడా జట్టు నిరీ?త ఓవర్లలో 270 పరుగులకు పైగా భారీ స్కోరు సాధించింది. టీ20 వరల్డ్ కప్ 2026 ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో హార్దిక్ పాండ్యా టీమిండియాకు అత్యంత కీలకం. గత కొంతకాలంగా ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమైన హార్దిక్, ఇప్పుడు ఇలాంటి ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు పెద్ద సానుకూల అంశం. బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లోనూ రాణిస్తే, భారత్‌కు తిరుగుండదని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. పాండ్యా పవర్‌ను చూసిన నెటిజన్లు ది మ్యాడ్ మ్యాన్ ఆఫ్ ఇండియన్ క్రికెట్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com